
తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ
గురువారం 17 అక్టోబర్ 2024
పేజీలు : 20

- ఒకట్రెండు రోజుల్లో మార్గదర్శకాలు..
- ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ భారీ క్రతువును రెండు నెలల్లో పూర్తి చేయాలని సర్కారు భావిస్తోంది
- ఈ దిశగా మూడు జిల్లాల ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి సిబ్బందిని కార్యోన్ముఖులను చేస్తున్నారు
- తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సమయంలో గత భారాస ప్రభుత్వం 2014లో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించింది

# సమగ్ర కులగణనకు కసరత్తు!



హైదరాబాద్

సమగ్ర కులగణన చేపట్టేందుకు జిల్లాల అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఒకట్రెండు రోజుల్లో మార్గదర్శకాలు వెలువడనున్నాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ భారీ క్రతువును రెండు నెలల్లో పూర్తి చేయాలని సర్కారు భావిస్తోంది. ఈ దిశగా మూడు జిల్లాల ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి సిబ్బందిని కార్యోన్ముఖులను చేస్తున్నారు. తెలంగాణ -

మిగతా2లో

## తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి

- వైస్ చైర్మన్‌గా ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం నియామకం
- ఈ మేరకు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం ఉత్తర్వులు
- ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని ప్రకటన
- కోఠి మహిళా యూనివర్సిటీ ఇంఛార్జి వీసీగా ధనావత్ సూర్య



హైదరాబాద్

తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే వైస్ చైర్మన్‌గా ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తంను నియమించింది. ఈ మేరకు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని పేర్కొన్నారు. వీరిద్దరూ ఆయా పదవుల్లో మూడేళ్ల పాటు కొనసాగనున్నారు. కాగా, ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి ప్రస్తుతం నల్సార్ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా ఉన్నారు. ఈ రెండు నియామకాలతో పాటు రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాలయాలకు ఇంఛార్జి -

మిగతా2లో

## తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి

-మొదటిపేజీ తరువాయి

వీసీలను ప్రభుత్వం మార్చింది. కోఠి మహిళా యూనివర్సిటీ ఇంఛార్జి వీసీగా ధనావత్ సూర్య, బాసర ట్రిపుల్ ఐటీ ఇంఛార్జి వీసీగా ప్రొఫెసర్ గోవర్ధన్‌ను నియమించారు. కాగా, సూర్య ప్రస్తుతం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల తెలుగు విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

## సమగ్ర కులగణనకు కసరత్తు!

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర ఆవిర్భావ సమయంలో గత భారాస ప్రభుత్వం 2014లో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించింది. జనాభా దామాషా ప్రకారం ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు ఉండాలని గత కొన్నాళ్ల నుంచి బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో పదేళ్ల అనంతరం మరోసారి సమగ్ర కులగణన చేపట్టనుండటం విశేషం.

### సమగ్ర వివరాల సేకరణ

కులగణనలో క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి కుటుంబం కులంతో పాటు వారి ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థితిగతులు, విద్యా, ఉద్యోగం తదితర పరిస్థితులను సేకరించనున్నారు. వీటన్నింటినీ క్రోడీకరించి సమగ్ర నివేదికను జిల్లాల వారీగా ప్రభుత్వానికి నివేదించనున్నారు. బీసీల్లోని ఉపకులాలను సైతం ఈ సర్వేలో పొందుపరచనున్నారు. దీని ద్వారానే రానున్న పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లు, స్థానిక సంస్థల్లో బీసీల కోటాను నిర్ధారించనున్నారు. రాజకీయ అవకాశాలు లభిస్తాయని ప్రస్తుతం మూడు జిల్లాల్లోనూ మొత్తం జనాభాలో సుమారు 52 శాతం బీసీ జనాభా ఉంది. ఉమ్మడి జిల్లాలో అనాదిగా ఆధిపత్య వర్గాల అండ లేకపోవడంతో బీసీలకు రాజకీయంగా సరైన ప్రాధాన్యం దక్కడం లేదని ఏళ్ల నుంచి ఆయా సంఘాలు విమర్శిస్తున్నాయి. ఈ సర్వే ద్వారా బీసీ లెక్క తేలితే దాని ఆధారంగా రాజకీయ అవకాశాలు లభిస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నోడల్ ఏజెన్సీగా ఉన్న ప్రణాళిక శాఖలో తగినంత సిబ్బంది లేకపోవడంతో ఈ సర్వే జరిగే రెండు నెలల పాటు ఇతర శాఖల నుంచి పలువురిని డిప్యుటేషన్ మీద తీసుకోనున్నట్లు తెలిసింది. సర్కారు నుంచి మార్గదర్శకాలు విడుదలైన వెంటనే క్షేత్రస్థాయిలో పని మొదలుపెట్టాలని ఇప్పటికే ఉన్నతాధికారులకు ఆదేశాలు అందాయి. ఈ నేపథ్యంలో ఒకట్రెండు రోజుల్లో దీనిపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఉన్నతాధికారులు దిశానిర్దేశం చేయనున్నట్లు సమాచారం.

## తెలంగాణలో ఘోర రోడ్డు ప్రమాదం...

**కారు కాల్వలో పడి ఏడుగురి మృతి**

**మృతుల్లో నలుగురు మహిళలు, ఇద్దరు బాలికలు**

**మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలో విషాదం**

**కారు కాల్వలో పడటంతో నీళ్లలో మునిగి మృతి**

తెలంగాణలోని మెదక్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ కారు అదుపు తప్పి కాల్వలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందారు. మృతి చెందినవారిలో నలుగురు మహిళలు, ఇద్దరు బాలికలు, ఓ పురుషుడు ఉన్నారు. మెదక్ జిల్లాలోని శివ్వంపేట మండలం ఉసిరికపల్లి వద్ద ఈరోజు సాయంత్రం ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మృతులను పాముబండ తండాకు చెందిన వారిగా గుర్తించారు. రోడ్డుపై గుంతలు ఉండటంతో వేగంగా వెళుతున్న కారు కల్వర్టును ఢీకొట్టింది. కారు ఎగిరి పక్కనే ఉన్న కాల్వలో పడింది. దాంతో కారులో ఉన్న వారు నీట మునిగి చనిపోయారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా గుర్తించారు. కారు నడుపుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు.

### సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి

మెదక్ జిల్లా రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అధికారులతో మాట్లాడి ప్రమాదం వివరాలు తెలుసుకున్నారు. ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని, అవసరమైన సాయం అందించాలని ఆదేశించారు.

# హైడ్రా కారణంగా భయానక వాతావరణం

**హైదరాబాద్ :** తెలంగాణ భవన్ లో నగర ఎమ్మెల్యేలు.. ఎమ్మె ల్సీలతో మూసీ ప్రాజెక్టు పైన కేటీఆర్ సమావేశం నిర్వహిం చారు. తరువాత మీడియాతో మాట్లాడారు. కేటీఆర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆనాలోచిత నిర్ణయాల కారణంగా హైదరాబాద్‌లో పేదలు దిగువ మధ్యతరగతి ప్రజలు సామాన్యులు ఇబ్బంది పడుతున్నారు. ఈ ప్రభుత్వం ఆనాలోచితంగా, ప్రణాళిక లేకుండా పేదలకు ఎవరూ అండగా లేరన్నట్లుగా దూకుడుగా వారి మీదకు వెళ్తోంది. మోదీ నోట్ల రద్దు చేసినప్పుడు ఏ విధంగా రకరకాల కారణాలు మారుస్తూ చెప్పారో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పద్ధతి అవలంభిస్తోంది. ఒక రోజు మూసీ సుందరీకరణ అంటారు. ఒక రోజు నల్గొండకు నీళ్లు అంటారు. ఒక రోజు రూ. లక్షా 50 వేల కోట్లు ఎక్కడివి అంటారు. ఒక రోజు డీపీఆర్ లేనే లేదంటారని అన్నారు. ఒక ప్రణాళిక, ఆలోచన లేకుండా ముందుకు వెళ్తున్నారు. ప్రభుత్వమే 50 ఏళ్ల క్రితమే పర్మిషన్లు ఇచ్చి ఇప్పుడు వాటిని కూలగొడతామని దుందుడుకుగా పోతామంటే కుదరదు. హైడ్రా, మూసీ ప్రాజెక్ట్ విషయంలో ఒక భయానక వాతావరణాన్ని సృష్టించారు.

హైడ్రాను పెద్ద, పెద్ద బిల్డర్లను బెదిరించేందుకే ఉపయోగిస్తున్నారని మేము నమ్ముతున్నాం. మూసీ పేరిట ఏ విధంగా లూటీ చేస్తున్నారో ప్రజల దృష్టికి తీసుకెళ్తాం. మూసీ కి సంబంధించి 100 శాతం మురుగు నీటి శుద్ధి ప్లాంట్లను మేము రూ. 4 వేల కోట్లతో నిర్మించామని అన్నారు. మూసీ శుద్ధి మేము చేశాం. దీంతో ఇక నల్గొండ జిల్లాకు వెళ్లే నీళ్లన్ని శుద్ధి చేసిన నీళ్లే వెళ్తాయి. దాని కోసం కొత్తగా ఖర్చు చేయాల్సిన పని లేదు. కొండపోచమ్మ సాగర్ నుంచి గండిపేట్ కు నీళ్లు తెచ్చేందుకు 11 వందల కోట్లు ఖర్చు చేయాలని మేము నిర్ణయం తీసుకున్నాం. ఇక రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. నల్గొండకు మంచి నీళ్లు ఇచ్చే ఏర్పాట్లు మేము చేశాం. ఇక నల్గొండ కు నీళ్లు ఇచ్చే ఇష్టం లేదా అంటూ ముఖ్యమంత్రి గారు ఆరోపణలు చేయాల్సిన అవసరం లేదు. గతంలోనే మేము మూసీ సుందరీకరణ చేపట్టాలని సుధీర్ రెడ్డి చైర్మన్ గా ప్రయత్నం చేశాం. కానీ గరీబోళ్లకు అన్యాయం జరుగుతదంటే ఆ ప్రాజెక్ట్ వద్దని కేసీఆర్ చెప్పారు. మానవీయ ముఖ్యమంత్రి ఉంటే ఆ విధంగా నిర్ణయాలు ఉంటాయి. మూసీ సుందరీకరణ మేము కూడా చేశాం. కానీ ఒక్క పేదవాడి కడుపు కూడా కొట్టలేదు. మూసీ సుందరీకరణకు రూ. లక్షా 50 వేల కోట్లు ఎందుకో చెప్పాలి. 50 ఏళ్ల క్రితం పట్టాలిచ్చిన వారిని హైడ్రా పేరుతో కూల్చివేస్తామంటే కుదరదు, మీరు చేసిన తప్పునకు పేదలను బలి చేస్తారా? మీరే పట్టాలిచ్చి మీరే కూలగొడుతారా అని ప్రశ్నించారు. పేదలకు ఎవరు దిక్కు లేరన్నట్లుగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తామంటే



బీఆర్ఎస్ ఊరుకోదు. హైదరాబాద్ లోని పేదలకు బీఆర్ఎస్ రక్షణ కవచంగా ఉంటుంది. రేవంత్ రెడ్డి పంపే బుల్డోజర్లకు అడ్డుగా మా నాయకులు ఉంటారు. మేము నిర్మించిన అన్ని ఎస్టీపీలను కూడా మా ప్రజాప్రతినిధులతో కలిసి పర్యటిస్తామని అన్నారు.

మా ప్రభుత్వం ఉన్నప్పుడు నాలా డెవలప్ మెంట్ కార్యక్రమం తీసుకున్నాం. దాని ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయి. ఆయా ప్రాంతాలను కూడా సందర్శిస్తాం. హైడ్రా పేరుతో ప్రభుత్వం భయపెడుతున్న అన్ని ప్రాంతాలకు వెళ్లి అక్కడి ప్రజలకు మేము భరోసా ఇస్తాం. అదే విధంగా ప్రభుత్వం చట్టాన్ని గౌరవించకపోతే మేము న్యాయపరంగా కూడా పోరాటం చేస్తాం. ఆర్ఎస్ లీగల్ సెల్ కు దాదాపు 450 మంది వచ్చి అండగా ఉండాలని కోరారు. మా పార్టీ లీగల్ సెల్ ను మరింత బలోపేతం చేస్తాం. లీగల్ సెల్ వాళ్లు చాలా కష్టపడి పనిచేస్తున్నారు. వారికి అభినందనలు. ఈ ప్రభుత్వం చట్టానికి వ్యతిరేకంగా పనిచేస్తూ ప్రజలను కబ్జాదారులు అంటున్న విధానాన్ని ఎండగడతాం, హైడ్రా కారణంగా భయానక వాతావరణం వచ్చింది. మొన్న హైడ్రా పేరుతో కాంగ్రెస్, ఎంఐఎం నాయకులే కొట్టుకున్నారు. ఈ ప్రభుత్వ దిక్కుమాలిన పాలన కారణంగా హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ మొత్తం పడిపోయింది. మాకు అప్పు పుట్టటం లేదని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అంటున్నారు. మీ ముఖ్యమంత్రే దివాళా కోరు మాటలు మాట్లాడితే అప్పులు ఎలా పుడుతాయి. నిర్మాణం కాదు విధ్వంసం చేస్తామంటే ఇలాంటి పరిస్థితే ఉంటుంది. బీజేపీ నాయకుల కన్నా ఎక్కువగా రేవంత్ రెడ్డి దేశ రక్షణ గురించి మాట్లాడుతున్నాడు. ఆయన మాటలు ఆశ్చర్యంగా అనిపించాయి. దేశ రక్షణకు బీఆర్ఎస్ కట్టుబడి ఉంది. ఏ మూసీ సుందరీకరణ అంటున్నావో, అదే ప్రాంతంలో 12 లక్షల చెట్లు నరికివేసి ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా ఎలా న్యాయం చేస్తారు. గంగా నది పుట్టిన గంగోత్రి వద్ద 150 కిలోమీటర్లు ఎకో సెన్సిటివ్ జోన్ అంట. మరి మూసీకి కనీసం 10 కిలోమీటర్ల ఎకో సెన్సిటివ్ జోన్ లేదా? మేమే కేబీఆర్ పార్క్ వద్ద ఫ్లై ఓవర్లు కట్టాలని అనుకున్నాం. పర్యావరణం దెబ్బతింటుందంటే ఆ ప్రతిపాదనలను విరమించుకున్నాం. 2017 లో రాడార్ నిర్మాణం కోసం జీవో ఇచ్చినప్పటికీ పర్యావరణం దెబ్బ తింటుందంటే మేము ఆ జీవో ను తొక్కి పెట్టామని అన్నారు.

మేము జీవో ఇచ్చామని చెబుతున్నావ్. మేము చేసిన పనులన్నీ చేస్తున్నావా? రైతు బంధు, 24 గంటల కరెంట్, ఫించన్, పాలమూరు ఎత్తిపోతల మేము చేశాం. మరి నువ్వు వాటిని చేస్తున్నావా? మేము పర్యావరణ రక్షణ కోసం పనిచేశాం కాబట్టే ఇచ్చిన జీవోలను నిలిపివేశాం. రేవంత్ రెడ్డికి ప్రధాని మోడీని ఒక్క మాట అనాలంటే దడ. అందుకే మనకు కేంద్ర బడ్జెట్ లో అన్యాయం జరిగినప్పటికీ అసెంబ్లీలో ఒక్క మాట మాట్లాడలేదని అన్నారు. జనవాసాలు లేని చోట పెట్టే రాడార్ కేంద్రాన్ని?తెలంగాణలో ఎందుకు పెట్టినట్లు? మూసీని పురిట్లోనే ఆగం చేసి కింద మాత్రం మంచి చేస్తామంటే ఎవరూ నమ్ముతారు. హైదరాబాద్ లో ప్రజలకు భరోసా ఇచ్చేందుకు మా నాయకులంతా కలిసికట్టుగా కదులుతాం. ప్రజలకు ఏమైనా ఇబ్బంది వస్తే మా ప్రజాప్రతినిధులను కలవండి. లేదంటే తెలంగాణ భవన్ కు రండి. మీకు న్యాయం తప్పకుండా జరుగుతుంది. మా ఫార్మ్ హౌస్ లు చట్ట విరుద్ధంగా ఉంటే వాటిని కొట్టేయండి. మా ఫార్మ్ హౌస్ లు కూలగొడితే నీకు రాక్షస ఆనందం వస్తదంటే కూలగొట్టు. కానీ పేద ప్రజల జోలికి వెళ్లకు. పేద ప్రజలను ఆగం చేస్తామంటే వారి ఇళ్లు కూలగొడతామంటే ఊరుకోం, మేము అధికారంలోకి వచ్చే నాటికి ఉన్న బకాయి ఫీజు రీయింబర్స్ మెంట్ 2 వేల కోట్లను చెల్లించాం. ప్రభుత్వం అనేది కంటిన్యూ ప్రాసెస్. గత ప్రభుత్వ బకాయిలను చెల్లించాలి. రూ. 650 కోట్లు ఇస్తే సరిపోతుందని కాలేజీ యాజమాన్యాలు చెబుతున్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లిస్తే దాదాపు 12 లక్షల మందికి మేలు జరుగుతుంది. గత ప్రభుత్వాలు బకాయిలు పెడితే ఇప్పుడు ఉన్న ప్రభుత్వాలు కట్టాల్సిందే. అది నెక్స్ట్ మేము అధికారంలోకి వచ్చినా తప్పదని అన్నారు. రేవంత్ రెడ్డి 10 నెలల్లో 80 వేల కోట్ల అప్పు చేశారు. ఒక్క కొత్త ప్రాజెక్ట్ కూడా చేపట్టలేదు. మరి అంత డబ్బు ఎక్కడికి పోయింది. మన రాష్ట్రం రెవెన్యూ సర్ ప్లస్ స్టేట్. మనం అన్ని కట్టిన తర్వాత కూడా మిగులు ఉందని భట్టి చెప్పారు. మరీ ఎందుకు ఇంత పెద్ద ఎత్తున అప్పు చేశారో చెప్పాలి. హైడ్రా, మూసీ పేరుతో సృష్టిస్తున్న భయాకన వాతావరణం నుంచి ప్రజలను రక్షించేందుకు బీఆర్ఎస్ కదులుతోంది. త్వరలోనే షెడ్యూల్ ప్రకటిస్తామని అన్నారు.

# ప్రజలు సైబర్ నేరాల నుండి అప్రమత్తంగా ఉండాలి ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి

**-సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలి**




**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):**

నారాయణపేట జిల్లా మఖ్తల్ పోలీసు స్టేషన్ ఆవరణలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మఖ్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ నేరాలు, బాల్యవివాహాలు,కమ్యూనల్ గొడవలకు వెళ్లరాదని,సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టరాదని,వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల కార్మిక వ్యవస్థ,సీసీ కెమెరాల ఉపయోగం మొదలగు పలు సామాజిక అంశాలపై మక్తల్ పోలీసులు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని లాటరీ తగిలిందని, తక్కువడ్డికి లోన్ ఇస్తామని, గిఫ్ట్ ప్యాక్ లు వచ్చినాయి అని, తక్కువ రేట్ కి వాహనాలు దొరుకుతాయని, ఎవరైనా పై అధికారి వాట్సాప్ డీపీ పెట్టుకుని వాట్సాప్ లో మెసేజ్ చేసి డబ్బులు పంపమని అడిగితే పంపరాదు అని, మొబైల్ ఫోన్లో బ్లూ లింక్స్ ఓపెన్ చేయరాదని, ఎవరైనా ఓటీపీలు అడిగితే చెప్పరాదని మొదలగు మోసపూరిత ఆశలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు అనుకోకుండా సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు, లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శంకరయ్య, హెడ్ కానిస్టేబుల్ లాల్ సింగ్, హోంగార్డ్ శంకర్ నాయక్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర పెయింట్ దుకాణం ను ప్రారంభించిన చైర్ పర్సన్

**-వ్యాపారంలో మంచిగా రాణించాలి మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండా స్వప్న**



**తాండూర్ అక్టోబర్ 16 ప్రజా జ్యోతి:-**

తాండూర్ పట్టణం చించోల్లి రోడ్డు మార్గంలో ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర పెయింట్ దుకాణంను నిర్వాకులు బురెడ్డి అయ్యప్ప రెడ్డి, ఉమా దంపతుల సమక్షంలో తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న, బిజెపి నాయకులు యు రమేష్ కుమార్, పలువురు నాయకులతో కలిసి ప్రారంభించారు. అంతకు ముందు జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని వేద పండితుల సమక్షంలో దుకాణ నిర్వాహకుడు అయ్యప్ప రెడ్డి ఉమా దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ నేటి యువత వ్యాపారంలో రాణిస్తూ యువ వ్యాపారవేత్తలుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భగవంతుడి ఆశీస్సులతో దుకాణాన్ని ఒక సేవా దృక్పథంతో పాటు మంచి లాభాలతో నడిపించాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో నాయకులు మల్లేశం, రవీందర్, కుటుంబ సభ్యులు అయ్యప్ప రెడ్డి, కౌన్సిలర్లు నాయకులు తదితరులు ఉన్నారు.

# కొప్పోల్ ఉమా సంగమేశ్వర ఆలయంలో శత రుద్ర యాగాలు






**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి**

మెదక్ జిల్లా పెద్దశంకరపేట మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 18 19న తొగుట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద స్వామి ఆధ్వర్యంలో శత రుద్ర పూజా కార్యక్రమాలు యాగాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు బాప్ సెట్ తెలిపారు.. ఈ శత రుద్ర పూజ కార్యక్రమంలో సంగారెడ్డి మెదక్ సిద్దిపేట జిల్లా ప్రజలు హాజరుకానున్నట్లు తెలిపారు.. కార్యక్రమం సందర్భంగా ఆలయ కమిటీ ద్వారా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేశామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బాపు సేటు , రాజశేఖర్ రెడ్డి.. గాండ్ల సంగమేశ్వర్ సీతారాం రావు దేశ్ పాండే.. సతీష్ గౌడ్ . శంకరయ్య.. పూజారి సంగప్ప లు పాల్గొన్నారు..

# పంచాయతీ కార్మికుల అవగాహన సదస్సు



**మోమిన్ పెట్ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)**

మోమిన్ పెట్ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పంచాయతీ కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని డి ఈ ఈ రత్న ప్రసాద్ అన్నారు ఎంపీడీవో కార్యాలయంలో ఏ ఈ అభిషేక్ వారి ఆధ్వర్యంలోమంచినీటి శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు గ్రామాలలో పాడైపోయిన బోరింగ్ లను ఎలా రిపేరింగ్ చేయాలో అవగాహన పంచాయతీ కార్మికులకు కల్పించారు పంచాయతీ కార్మికులు శ్రద్ధగా నేర్చుకొని వారికి ఉపయోగపడే విధంగా చూసుకోవాలని కోరారు పంపు రిపేరింగ్ యాంగిల్ రిపేరింగ్ వంటి పనులకు శ్రద్ధ వహించి నేర్చుకోవాలని అన్నారు గ్రామాలలో బోర్వెల్ దగ్గర తీసుకువెళ్లి పంచాయతీ కార్మికులకు ప్రాక్టికల్ చేయించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి డి ఈ ఈ సువర్చలపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# ఆకునూరు పల్లె వాగుకు చెక్ డ్యాం మంజూరు చేయాలి



**చేర్యాల ప్రజాజ్యోతి :**

చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో పోల్కమ్మ చెరువు లోకి దేవాదుల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను మళ్లించేందుకు పల్లె వాగు అబ్బోల్ల చింతల వద్ద చెక్ డ్యాం మంజూరు చేయాలని కోరుతూ జనగామ డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డికి బుధవారం చేర్యాల మండల కేంద్రంలోని కొమ్మూరి నివాసంలో ఆకునూరు గ్రామ ప్రజలు వినతి పత్రం అందించారు. గ్రామంలో ఉన్న పోల్కమ్మ చెరువు ఎండాకాలంలో పూర్తిగా ఎండిపోయి ఉంటుందని, అదేవిధంగా గ్రామంలో మహిళలు బతుకమ్మలను అదే చెరువులో వేస్తారన్నారు. ఆ చెరువు పూర్తిగా ఎండిపోయి ఉంటుందని రుద్రాయపల్లి వాగు వద్ద చెక్ డ్యాం నిర్మించినట్లయితే పోల్కమ్మ చెరువులోకి గోదావరి జలాలు చేరుతాయని వెంటనే చెక్ డ్యాం మంజూరు చేయాలని కోరారు. దీంతో కొమ్మూరి ప్రతాపరెడ్డి సానుకూలంగా స్పందించి చెక్ డ్యాం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈరి భూమయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి, కాంగ్రెస్ పార్టీఆకునూరు గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు అందే నాని, మాజీ సర్పంచ్ వెలగల లావణ్య రఘువీర్, సిపిఐ మండల నాయకులు గూడెపు సుదర్శన్, కాంగ్రెస్ నాయకులు జంబుల వెంకటరెడ్డి, కోయినేని నరసయ్య, రణం శ్రీకాంత్, చెట్టె కొమురయ్య, బండారి సిద్దయ్య తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్





**-విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి నాణ్యమైన విద్యను అందించాలి**

**-విద్యార్థులకు బోధిస్తున్న అంశాల పై ఆరా**

**-పాటశాలలోని వంటశాల, స్టోర్ గది,బాలుర టాయిలెట్ల సందర్శన**

**-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి )

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులకు కార్పోరేట్ ప్రమాణాల స్థాయిలో నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత ఉపాధ్యాయులను ఆదేశించారు.బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా శంకరంపేట ఆర్ మండలంలో జిల్లా పరిషత్ పాఠశాలను, మండలంలో శానిటేషన్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ,10 తరగతుల విద్యార్థులకు , గణితం, బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి వారిచ్చిన సమాధానాల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు గణితం, ఆంగ్లం సబ్జెక్ట్ ల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై కలెక్టర్ పలు సూచన చేస్తూ ఇప్పటినుండి 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇప్పటినుండి పదవ తరగతి సిలబస్ పై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, తయారీ విధానమును స్టోర్ రూమ్ లను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనము మెనూ ప్రకారం అందించాలని పేర్కొన్నారు. పాటశాల ఆవరణలోని బాలుర టాయిలెట్లను, పరిసరాలను



స్వయంగా పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, ఏవైనా చిన్న చిన్న మరమ్మతులు ఉంటే వాటిని ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని తెలిపారు.పాఠశాలలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల వివరాలు అడిగి తెలుసుకుని హాజరు పట్టిక మరియు సాధారణ సెలవు రిజిస్టర్ లను పరిశీలించినారు. ముందస్తు సమాచారం లేకుండా, సెలవు దరఖాస్తు ఇవ్వకుండా గైర్హాజరైన ఉపాధ్యాయుల పై తప్పకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామ పరిసరాలను పరిశీలిస్తూ ఫ్రైడే డ్రై డే ఖచ్చితంగా అమలు చేయాలని,వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. సాయంకాలం మున్సిపల్ సిబ్బంది సహకారంతో ఫాగింగ్ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు కూడా దోమలు పుట్టకుండా మరియు కుట్టకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, వ్యక్తిగత పరిశుభ్రత తోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, కాచి చల్లార్చి వడబోసిన నీటినే తాగాలని తద్వారా వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీ ఓ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరు మీరు? ఏం జరుగుతుంది!





**-ప్రభుత్వ భూమిలో హద్దులు వేస్తే ఊరుకోం**

**-సిరిగిరిపేట్ గ్రామస్తుల తిరుగుబావుట**

తాండూర్ అక్టోబర్ 16 ప్రజా జ్యోతి :-

గ్రామ ప్రజలకు అది ప్రభుత్వ స్థలం అనేది మాత్రం తెలుసు అయితే ఉన్నట్టుండి బుధవారం రోజు ఓ లారీ సిమెంట్ కడ్డిలతో గ్రామంలోకి వెళ్ళింది. దీంతో ఆశ్చర్యానికి గురైన గ్రామ ప్రజలు ఏం జరుగుతుందని అక్కడికి వెళ్లి చూడగా ఈ స్థలం మేము కొనుగోలు చేశాం ఇక్కడ కడ్డీలు వేసి హద్దులు నిర్ణయిస్తాం అనగానే తిరుగుబావుట ఎగరవేశారు. ఆ గ్రామ ప్రజలు. ప్రభుత్వ స్థలం మా గ్రామ ప్రజలకి ఉపయోగపడాలి ప్రస్తుత ప్రభుత్వం ద్వారా ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం ఉంది కదా అనుకుంటే ఇది ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు చేశారంటూ చెప్పడం చాలా బాధాకరమని సిరిగిరిపేట గ్రామానికి చెందిన యువకులు ప్రజలు అక్కడ జరుగుతున్న పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పలువురు యువకులు మాట్లాడుతూ గ్రామానికి ఆనుకుని ఉన్న గ్రామ కంఠం భూమితో పాటు ప్రభుత్వ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు చేశారనేది మాకు తెలియదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎటి పరిస్థితుల్లోను ఈ భూమిలో ఎవ్వరిని కూడ రానివ్వమని తెగేసి చెప్తున్నారు.

## లోకల్ ఎన్నికల్లో సత్తా చాటాలి

**- డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి**



జగదేవపూర్, అక్టోబర్16(ప్రజాజ్యోతి)

జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజీ వార్డు సభ్యురాలు రాములమ్మ శ్రీ రాంరెడ్డి, నాయకులు కేశపురం నర్సింహ్మ రెడ్డి, బాలకృష్ణరెడ్డి బుధవారం డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసే ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్ లోకి రావడం జరుగుతుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి తీసుక పోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మంజుల మహేందర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉప్పల ప్రవీణ్ కుమార్ గుప్తా, కాంగ్రెస్ బిసి సెల్ మండల అధ్యక్షుడు లోకేష్, నాయకులు మహేందర్ రెడ్డి, మనోజ్, కరుణాకర్, నర్సింలు, బాలకృష్ణ, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



అల్లాదుర్గం అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి)

అల్లాదుర్గం.. వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ మల్లయ్య, ఎంపీడీవో శంకరులు కోరారు. అల్లాదుర్గం మండల పరిధిలోని గడి పెద్దాపూర్ గ్రామంలో బుధవారం వరి కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు ఈ సందర్భంగా. మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలని. దళారీలను నమ్మి మోసపోరాదని సూచించారు. నాణ్యత గల వారి ధాన్యానికి క్వింటాలుకు 2320 రూపాయలు చెల్లించడం జరుగుతుందని రైతులు అవకాశాన్ని ఉపయోగించుకొని కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఎం నాగరాజు, ఏ ఈ ఓ నవీన్, పిటిసి సిద్దేశ్వర్, సిఏలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లాదుర్గం మండలంలో 19 మంది ఉపాధ్యాయులు విధుల్లో చేరిక



అల్లాదుర్గం అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి)

అల్లాదుర్గం. నూతన డీఎస్సీలో ఉపాధ్యాయులుగా నియమితులైన 19 మంది ఉపాధ్యాయులు మండలంలో వివిధ గ్రామాల్లో కేటాయించిన పాఠశాలల్లో విధుల్లో చేరినట్లు ఎంఈఓ ధనుంజయ్ తెలిపారు.. ఎస్ జి టి, 19, ఎల్ పి 2 టీచర్లు రాగా మండలం నుండి ఏడు మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లినట్లు తెలిపారు.

# ఉమామహేశ్వర ఆలయ అభివృద్ధికి విరాళం

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 16( ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని రంగాపూర్ గ్రామ సమీపంలో శ్రీశైలం ఉత్తర ద్వారకంగా వెలిసిన ఉమామహేశ్వర క్షేత్రానికి బుధవారం హైదరాబాద్ వనస్థలిపురం ప్రాంతానికి చెందిన డాక్టర్ మధు మూర్తి, గాయత్రి దంపతులు ఉమామహేశ్వర క్షేత్రం వద్ద సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం ఆలయ అభివృద్ధిని చూసి దినదినాన ఆలయం ఎంతో అభివృద్ధి చెందిందని తద్వారా ఉమామహేశ్వర క్షేత్రం ఆలయ అభివృద్ధికి డాక్టర్ మధు మూర్తి గాయత్రి దంపతులు నూతన చైర్మన్గా ఎన్నికైన బీరం మాధవరెడ్డి తో సంప్రదించి 64 వేల రూపాయలు విరాళంగా శ్రీనివాసరావు తో పాటు ఆలయ సిబ్బందికి దంపతులు చెక్ రూపంలో అందజేశారు. ఈ కుటుంబానికి ఉమామహేశ్వర స్వామి కరుణాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నామని ఆలయ అర్చకులు దీవించారు. అదేవిధంగా విరాళం ప్రకటించిన భక్తులకు డైరెక్టర్లు పవన్, సైదులు ఆలయ అధికారులు అర్చకులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బందితో పాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు



# కన్మనూరులో పర్యటించిన జిల్లా కలెక్టర్

**అడ్డాకుల, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)**

అడ్డాకుల మండలంలోని కన్మనూరు గ్రామంలో బుధవారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఆకస్మికంగా పర్యటించారు. గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అంగన్వాడి సెంటర్, ప్రైమరీ హెల్త్ సెంటర్ల ను తనిఖీ చేశారు. వర్షాలు పడుతున్నందువలన సీజనల్ వ్యాదులు వ్యాపించకుండా తగిన చర్యలు తీసుకోవాలని, డ్రైనేజీలలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, వైద్య సిబ్బందికి తెలిపారు. పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా ప్రజలలో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అంగన్వాడి సెంటర్ లో పిల్లలకు పౌష్టికాహారం ఏ విధంగా అందిస్తున్నారో చిన్నారులను అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాబోధన ఏ విధంగా ఉందో, ఉపాధ్యాయులు పాఠశాలకు సమయానికి వస్తున్నారా... లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తాహసిల్దార్ శ్రీధర్ బాబు, వైద్య సిబ్బంది, అధికారులు, పాల్గొన్నారు.



## జిల్లా పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి కొత్త క్యాంపు కార్యాలయం








**-మెరుగైన సేవలు అందించడానికి సహకరిస్తుంది**

**-రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ**

**సంగారెడ్డి , అక్టోబర్ 16 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు కలిసి, ఓల్డ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగాణం లో బుధవారం నూతన కలెక్టర్ క్యాంపు కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజ చేసి శంఖు స్థాపన చేశారు. ఈ కార్యక్రమం జిల్లాలో ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజల సమక్షంలో జరిగింది. కార్యాలయం నిర్మాణం కోసం సుమారు 2.5 కోట్ల రూపాయలు వ్యయం చేయనున్నారు. ఈ సందర్భంగా దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ, జిల్లా పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి ఈ కొత్త క్యాంపు కార్యాలయం కీలకమని, ఇది ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి సహకరిస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, ఈ కార్యాలయం నిర్మాణం జిల్లా అధికారులకు సక్రమ వసతులు కల్పించడం ద్వారా పరిపాలనా విధులు మరింత సులభతరం చేస్తుందని అన్నారు. ఈ భవనం ఆధునిక సదుపాయాలతో, పర్యావరణహిత విధానాలను అనుసరించి నిర్మించబడుతుందని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో TGIIC చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్, ఎస్పీ రూపేష్, ట్రైనీ కలెక్టర్ మనోజ్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-చేర్యాల ఎస్ఐ నిరేష్**



**చేర్యాల ప్రజాజ్యోతి :**

పోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే రాత్రి చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్త్యాల గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నిరేష్ మాట్లాడుతూ స్కూల్ కాలేజీకి వెళ్లే పిల్లల ప్రవర్తనను గమనించవలసిన బాధ్యత తల్లిదండ్రులది అన్నారు మూఢనమ్మకాలు నమ్మవద్దు అని సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి అన్నారు . గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలిఅని సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారుమూఢనమ్మకాలు,రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సామాజిక రుక్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు శ్యాంసుందర్, కనకయ్య, హరిప్రసాద్, భిక్షపతి, ప్రకాష్, శైలజ, నాటకం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు ప్రజాప్రతినిధులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫ్ ఎన్రోల్మెంట్ చేయాలి

**-ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి**



**నర్సాపూర్ ( ప్రజాజ్యోతి)**

గ్రాడ్యుయేట్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి డిజిగ్నేటెడ్ అధికారులుగా నియమితులైన నర్సాపూర్ ఉపతహసిల్దర్లకు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి బుధవారం శిక్షణ ఇచ్చారు . అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదు కోసం గ్రాడ్యుయేట్ ఫర్ సర్టిఫికెట్ ఫోటోగ్రాఫ్ ఎన్రోల్మెంట్ చేయాలని నవంబర్ 6 తో గడువు ముగుస్తుంది కాబట్టి బాధ్యతగా డిగ్రీ పాసైన అభ్యర్థులకు అందరు కూడా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చూడాలని అన్నారు. నర్సాపూర్ డివిజన్ లో ఇప్పటి వరకు గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కోసం మొత్తం 277 దరఖాస్తులు వచ్చాయి. అందులో 51 దరఖాస్తులు ఆమోదించారు. అలాగే సరైన ధ్రువ పత్రాలు , సరియిన ఫోటో జతపరచని 4 దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందన్నారు.

# డీఎస్సీ 2024 లో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసిన మండల విద్యాధికారి




**కొల్చారం (ప్రజాజ్యోతి )**

రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ పోస్టులకు నిర్వహించిన డీఎస్సీ 2024 లో అర్హత సాధించి ఎంపికైన అభ్యర్థులకు జిల్లా విద్యాధికారి రాధా కిషన్ ఉత్తర్వులను అనుసరించి కొల్చారం మండలంలో ఉపాధ్యాయులగా వచ్చిన వారికి ప్రాథమికోన్నత పాఠశాల ఉర్దూ మీడియం కొల్చారం లో జీవశాస్త్రం, ఉర్దూ పండిత్, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా, అంసాన్ పల్లి ప్రాథమిక పాఠశాలలో సెకండ్ గ్రేడ్ టీచర్ ప్రాథమిక పాఠశాల కొల్చారం పాఠశాలలు ప్రత్యేక ఉపాధ్యాయులు రాంపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయుల కు మండల విద్యాధికారి సత్యనారాయణ రావు నియామక పత్రాలు అందజేశారు.

# ఎమ్మెన్నార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**అల్లాదుర్గం అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం.. ఎమ్మెన్నార్ హాస్పిటల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్లాదుర్గం మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 400 మంది రోగులకు షుగర్ .బీపీ. కంటి తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు గ్రామీణ ప్రాంత పేద ప్రజల కోసం. ఎమ్మెన్నార్ హాస్పిటల్ సౌజన్యంతో వివిధ ప్రాంతాలలో ఉచిత వైద్య సేవలు నిర్వహిస్తున్నట్లు ఉచిత సేవ లో భాగంగా %శ్రీ% ఆధునిక పరికరాలతో రోగులకు వైద్య పరీక్షలు చేసి వివిధ రుగ్మతలకు హాస్పిటల్లో ఉచితంగా వైద్యశాల సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రియా. సంధ్య, పిఆర్వో కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి







**-ఎమ్మెల్యే సంజీవరెడ్డి....**

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి**

పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కమలాపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారుల చేతులు మోసపోవద్దని రైతులు పండించిన ప్రతి గింజలు కొనడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సంబంధిత అధికారులు తగిన సదుపాయాలు కల్పించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు రాయిని మధుసూదన్, దానం పల్లి నారా గౌడ్, మాజీ సి డి సి డైరెక్టర్ కుంట్ల సంగయ్య.. రాజేష్ దేశ్పాండే.. కుంట్ల రాములు ..విగ్ర0 సుభాష్ గౌడ్ ..సంగమేశ్వర్ సేటు ఐకెపి సిబ్బంది గోపాల్.. తదితరులు పాల్గొన్నారు....

# రైతును రాజు చేయాలన్నది ప్రభుత్వ ధ్యేయం





**-రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి**
**-దామోదర్ రాజనర్సింహ**
**-వ్యవసాయ రంగంలో మార్పుల కోసం అనేక సంస్కరణలు**
**-సన్నధాన్యం రైతుల ప్రోత్సాహానికి క్వింటాలకు రూ.500 బోనస్**
**-శివ్వంపేట లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి**
**-జిల్లాలో 211 దాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**
**-10,000 మెటెక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా**
**-సూపర్ ఫైన్ వెరైటీకి క్వింటాలుకు రూ. 23 20**
**-సన్నధాన్యానికి రూ, 500 అదనపు బోనస్**
**-కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు**

**సంగారెడ్డి , అక్టోబర్ 16 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

రైతును రాజు చేయాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతు సంక్షేమం కోసం అనేక పథకాలను చేపట్టిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా శివ్వంపేట లో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో సన్న రకం దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కోసం మొత్తం 211 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కామన్ వెరైటీ ధాన్యానికి క్వింటాలుకు రూ.2300, సూపర్ ఫైన్ వెరైటీకి క్వింటాలుకు రూ. 2320 రూపాయలు చెల్లించనున్నట్లు తెలిపారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు అదనంగా రూ.500 బోనస్ ను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సన్నధాన్యానికి ప్రోత్సహించడం కోసం బోనస్ గా క్వింటాల్ కు 500 రూపాయలు అందజేస్తుందన్నారు. దీంతో రైతులు అధిక దిగుబడును సాధించడానికి ఉత్సాహంగా పంటలు చేస్తారన్నారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకువచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు పంపిన దాన్యమును వెంటనే అన్లోడింగ్ చేసేలా అవసరమైన ఆమాలీలను నియమించుకోవాలని మిల్లర్లకు సూచించారు. ట్రాన్స్పోర్ట్ సమస్యలు తలెత్తకుండా అన్ని కేంద్రాలలో తగిన ఏర్పాట్లు చేయాలని తేమ చూసే మిషన్ కేంద్రాలలో అందుబాటులో ఉంచాలని గోనె సంచులు అమల్లో కొరత లేకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రాగానే రైతు సంక్షేమం కోసం 2 లక్షల రుణమాఫీని ప్రతిష్టాత్మకంగా చేపట్టి విజయవంతంగా అమలు చేసిందన్నారు. రైతు సంక్షేమం కోసం వ్యవసాయ విధానాలలో అనేక మార్పులు తీసుకొచ్చిందన్నారు. రైతులకు మద్దతు ధర అందించడం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి , జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి , అదనపు కలెక్టర్త మాధురి, జిల్లా సహకార శాఖ అధికారులు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్య రంగాల అభివృద్ధి కి ప్రత్యేక కృషి








**-రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి**
**-దామోదర్ రాజనర్సింహ**
**-పుల్కల్ మండలం బస్వాపూర్ లో రూ.125 కోట్లతో సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన**

**సంగారెడ్డి, అక్టోబర్ 16 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

అందోల్ నియోజకవర్గంలో విద్యా వైద్య రంగాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం పుల్కల్ మండలం బస్వాపూర్ లో 125 కోట్లతో 33 ఎకరాలలో నిర్మించనున్న సమీకృత గురుకుల పాఠశాల భవనాల నిర్మాణానికి జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్, టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అందోల్ ప్రాంతం విద్య వైద్య రంగాలలో అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయాల లో గెలుపు ఓటములు సహజమని గతంలో సమైక్య రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో నియోజకవర్గంలో మూడు పాలిటెక్నిక్ కళాశాలలు, సుల్తన్పూర్ జేఎన్టీయూ కళాశాల, టెక్మల్, అలాదుర్గ రేగోడు మండలాలలో మోడల్ పాఠశాలలు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ ప్రాంతం విద్య వైద్య రంగాలలో వెనుకబడి ఉండడంతో విద్యా వైద్య రంగాల అభివృద్ధి ద్వారా నిరుపేద ప్రజల జీవితాలలో మార్పు కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇక్కడి విద్యార్థులు ఇక్కడే ఉన్నత విద్యాభ్యాసం పొందేలా అవసరమైన అన్ని రకాల కళాశాలలు, పాఠశాలలు నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పుల్కల్ మండలం బస్వాపూర్ లో రూ .125 కోట్లతో నిర్మించనున్న సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం వల్ల ఈ ప్రాంతంలో విద్యారంగంలో ఎన్నో రకాల మార్పులు వస్తాయన్నారు. ఇక్కడి విద్యాసంస్థలలో ఇక్కడి విద్యార్థులు ప్రవేశం పొందేలా స్థానిక ప్రజలు చొరవ చూపి ప్రభుత్వం కల్పిస్తున్న విద్య వైద్య సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు విద్యతో పాటు సంస్కారం నేర్పేలా అనేక ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు అన్ని రంగాలలో రాణించడానికి అవసరమైన వివిధ రకాల నైపుణ్యాలలో శిక్షణ కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.వైద్యరంగం అభివృద్ధి కోసం వట్పల్లిలో రూ. 30 కోట్లతో 30 పడకల ఆసుపత్రి, జోగిపేటలో 150 పడకల ఆసుపత్రి మంజూరు చేసినట్లు తెలిపారు త్వరలో నిర్మాణం పనులు ప్రారంభించినట్లు తెలిపారు. రానున్న 15 రోజుల్లో సుమారు 168 కోట్ల రూ " లతో సింగూర్ పంట కాలువలకు సిమెంట్ లైనింగ్ పనులు ప్రారంభించనున్నట్లు మంత్రి దామోదర్ తెలిపారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్ మాట్లాడుతూ విద్యారంగా అభివృద్ధి కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటర్నేషనల్ స్థాయి మోడల్ పాఠశాలలలను సమీకృత గురుకుల పాఠశాలలుగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి

**-బిఆర్ఎస్వి అధ్యక్షుడు దారమోని గణేష్.**

**కల్వకుర్తి అక్టోబర్ 16( ప్రజా జ్యోతి):**

అప్పులు చేసి కాలేజీ ఫీజులు కడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు,సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రైవేట్ యాజమాన్యంతెలంగాణ రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తెలంగాణప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు వెంటనే చెల్లించాలని బిఆర్ఎస్వీ దారమోని గణేష్ డిమాండ్ చేశారు.ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థని నిర్వీర్యం చేసే పనిలో రేవంత్ సర్కారు ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వద్దే విద్యా శాఖను పెట్టుకుని రాష్ట్రంలో ఐదు వేలకు పైగా ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ లో ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు దాటినప్పటికీ ఒక రూపాయి కూడా విద్య వ్యవస్థ కోసం, ఫీజు రియంబర్స్మెంట్ కోసం కేటాయించకపోవడం విడ్డూరమని అన్నారు.

.ఈరోజు ప్రైవేటు విద్యా సంస్థలలో ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థుల సర్టిఫికెట్స్ తిరిగి ఇవ్వడానికి ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ,విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాలల నుండి సర్టిఫికెట్లను తిరిగి తీసుకోవడం కోసం బయట అప్పులు చేసి మరి ఫీజులు చెల్లించి



సర్టిఫికెట్స్ తెచ్చుకుంటున్నా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారునిమ్మకునీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందని అన్నారు. నిన్న రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ మరియు పీజీ కళాశాలల యాజమాన్యం గేట్లకు తాళాలు వేసి మరీ నిరసన తెలిపిన ఫీజు బకాయిలు విడుదల కాకపోవడం ఏంటని గణేష్ ఆరోపించారు,వెంటనే విద్యా వ్యవస్థ పైన రేవంత్ రెడ్డి సర్కారుకు చిత్తశుద్ధి ఉంటే ఫీజు బకాయిలను విడుదల చేసి విద్యార్థుల భవితవ్యాన్ని వారి యొక్క భవిష్యత్తుని కాపాడవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు ఐల శేఖర్ గౌడ్, పేర కృష్ణ,అల్లుడు కృష్ణ,వర్కల పరుషరాములు, రమేష్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కొలన్ సహకారంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరమత్తులు

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 16(ప్రజా జ్యోతి )**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మలోని శంకర్ నగర్ లో 10 వార్డ్ లో గత 10సం వర్షాకాలంలో డ్రైనేజీ వాటర్ పొంగి అపార్ట్మెంట్స్ లోనికి చేరుతున్నాయి దీనివలన అపార్ట్మెంట్స్ వాసులు తీవ్ర అనారోగ్యాలు గురవుతున్నారు కావున కాలనీ వాసులు ఎంతో మంది అధికారులకు సంప్రదించిన వారు ఎటు వంటి స్పందన ఇవ్వకపోవడంతో గత వారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి దుండిగల్ మున్సిపాలిటీ కమీషనర్ చర్చించి ఏ. ఈ బి. సురేందర్ నాయక్ ,డి . ఈ మరియు వర్కింగ్ ఇన్స్పెక్టర్ నవీన్ గౌడ్ మాట్లాడి పెద్ద డ్రైనేజీ లైన్ వేయించి వారి సమస్యను పరిష్కరించారు కాలనీ వాసులు హన్మంతన్నకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రెండు వందల రూపాయలు తీసుకుని టి.సి ఇచ్చారు

**-మళ్లీ వందల రూపాయలు ఇస్తేనే మెమో లేకుంటే ఇంటికే**
**-ఇష్ట రాజ్యాంగ డబ్బులు వసూలు చేస్తున్న కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల సిబ్బంది.**



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 16 :**

వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల్ కొత్తపల్లి లో గిరిజన ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న అక్రమ అనర్ధాలకు అవధులు లేకుండా పోతున్నాయి. ఇటీవలే ఈ పాఠశాల ఉపాధ్యాయుల పై అనేక కథనాలు వెలువడిన సంగతి తెలిసిందే.ఈ పాఠశాలలో ఇంతకుముందు చదివిన విద్యార్థులతో టి.సి ఇచ్చేటప్పుడు 200 రూపాయలుతీసుకొని ఇచ్చారు.అదేవిధంగా ఇప్పుడు మెమో కూడా అడగడానికి వచ్చిన విద్యార్థుల దగ్గర 200 రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నారు.ఇదేంటని ప్రశ్నించిన విద్యార్థులు తల్లిదండ్రులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారు. ప్రశ్నాపత్రాలకు అదేవిధంగా పిల్లల ఎగ్జామ్ ఫీజులు ఊరికనే వస్తాయా అంటూ ఎగతాళి చేస్తున్నారు.ఈ విషయాలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని పూర్వ విద్యార్థులు అదే విధంగా వారి తల్లిదండ్రులు దీనిపై అధికారులు స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# 9 నెలలు గడుస్తున్న రైతు భరోసా ఇవ్వని ప్రభుత్వం

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ**

రాయపోల్ అక్టోబర్16(ప్రజాజ్యోతి)




ఆరు గ్యారంటీల హామీలు చేస్తామని చెప్పి అబద్ధాలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కొచ్చి రైతుల సంక్షేమాన్ని విస్మరించిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ అన్నారు. బుధవారం ఆయన రాయపోల్ మండల కేంద్రంలోని ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని విస్మరించిందని వానకాలం పంటలు పూర్తయిన రబీ పంటలు ప్రారంభమైనప్పటికీ నేటికి రైతు భరోసా అందించలేదని ఆరోపించారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి రాష్ట్రంలో కొంతమందికే రుణమాఫీ చేశారని ఇంకా నలభై శాతం మంది రైతులు రుణమాఫీ కాలేక బ్యాంకుల చుట్టూ ప్రదక్షణ చేయాల్సిన పరిస్థితి నెలకొందని విమర్శించారు. అలాగే కౌలు రైతులకు ఆదుకుంటామని చెప్పి నేడు కౌలు రైతులను ఆదుకోకపోవడం దారుణం అన్నారు. కూలీలకు ఏడాదికి 12,000 ఇస్తామని చెప్పి నేటికి అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి 10 నెలలు గడుస్తున్నా ఆ పథకం ఊసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల, ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోవడంలేదని వాపోయారు. అలాగే సన్న వడ్లకు ఐదు వందలు బోనస్ ఇస్తామని నేటికి వేయడం లేదని వాపోయారు. గ్రామాల్లో వరి కోతలు ప్రారంభం అయినప్పటికీ ఇంకా పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం శోచనీయమన్నారు. రైతు రాజ్యం అని చెప్పి రైతుల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలల పాలనపై ప్రజలకు విరక్తి చెందిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ .

# జర్నలిస్టు నేత నర్సింగ్ రావుకు నివాళులు



కుత్బుల్లాపూర్ అక్టోబర్ 16(ప్రజా జ్యోతి )

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, ఈనాడు రిపోర్టర్ ఎర్రం నర్సింగ్ రావు ప్రథమ వర్ధంతి బుధవారం కవాడిగూడలోని ఆయన నివాసం వద్ద జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు పిల్లి రాంచందర్, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, హెచ్ యూజే కార్యనిర్వాహక కార్యదర్శి నాగవాణి తదితరులు పాల్గొని నర్సింగ్ రావు చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, నర్సింగ్ రావు జ్ఞాపకాలను గుర్తు చేశారు. నర్సింగ్ రావు ఒక జర్నలిస్టుగా, ఫెడరేషన్ నాయకుడిగా సమాజానికి, జర్నలిస్టులకు చేసిన సేవలను ఆయన కొనియాడారు. నర్సింగ్ రావు లేని లోటు పూడ్చలేనిదని, ఆయన మరణం అత్యంత విషాదకరమని అన్నారు.

# పల్లె అందాలను తెరకెక్కించారు





**-మా చిత్రాన్ని ఆదరించండి**

**-తాండూరు ప్రాంతంలోనే చిత్రీకరించిన పూర్తి చేసిన ది డీల్ మూవీ**

**-నేడు విడుదలకు సిద్ధం అంటున్న**

**-సినిమా డైరెక్టర్ హను కోట్ల**

తాండూరు అక్టోబర్ 16 ప్రజా జ్యోతి:

పల్లె అందాలను తెరకెక్కించిన సినిమా అత్యధికముగా తాండూర్ ప్రాంతంలో చేశామని మూవీ డైరెక్టర్ హను కోట్ల ఒక ప్రకటనలో విడుదల చేశారు. ఇక్కడ చిన్న చిత్రాలను చిత్రీకరించినందుకు అనువైన ప్రాంతమని, ఇక్కడ నెలకొన్న సహజసిద్ధమైన నాపరాతి గనులు ,ఎర్ర మట్టి గుట్టలు, పచ్చదనంతో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండటం ఎంతో సంతోషం ఇచ్చింది అన్నారు. అలాగే హైదరాబాద్ నగరానికి కేవలం 120 కిలోమీటర్ల దూరంలో ఉండడంతో తక్కువ ఖర్చులోనే మా చిన్నపాటి మూవీని ఇక్కడి అందమైన లోకేషన్లను తెరకెక్కించామని చెప్పుకొచ్చారు. పల్లె అందాలను ఈ సినిమా చిత్రీకరణలో ముద్రించచం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు , మా చిత్రం విడుదల తర్వాత కూడా ఇక్కడి అందమైన లోకేషన్లను సినిమాలు చిత్రీకరణ జరిపేందుకు అనేక మంది సినిమా దర్శకులు కూడ తాండూరు ప్రాంతానికి వస్తారని ది డీల్ చిత్ర దర్శకుడు హను కోట్ల వ్యాఖ్యానించారు . 'ఈశ్వర్' సినిమాతో పరిచయమైన హను కోట్ల హీరోగా నటించి, దర్శకత్వం వహించిన చిత్రం 'ది డీల్', చందన, ధరణి ప్రియ హీరోయిన్లుగా నటించగా డా. అనితా రావు సమర్పణలో హెచ్. పద్మా రమాకాంతరావు, రామకృష్ణ కొళివి నిర్మించిన ఈ 'చిత్రం నేడు అనగా అక్టోబర్ 18న విడుదల కానుందని చెప్పారు . ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్లో హను మాట్లాడుతూ– "ఈశ్వర్' సినిమా తర్వాత హీరో, దర్శకుడు కావాలనుకున్న నా కళ ను 'ది డీల్' మూవీతో నెరవేర్చుకున్నానని తెలిపారు. మంచి థ్రిల్లర్ మూవీగా ఇది. సెకండ్ పార్టు ఉంటుందని చెప్పారు . "ఈ సినిమాకు ప్రేక్షకాదరణ లభిస్తుందనే నమ్మకం మా బృందానికి ఉందని " ప్రేక్షకులు థియేటర్లలో తిలకించి ఆదరించాలని కోరారు .

# సిపిఎం సంగారెడ్డి జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయండి

**-జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**

**-సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మహాసభల లోగొ విడుదల**

సంగారెడ్డి ,అక్టోబర్ , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-





అక్టోబర్ 19 20 తేదీలలో జహీరాబాద్ పట్టణంలో జరిగే సిపిఎం సంగారెడ్డి జిల్లా మూడో మహాసభల ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు పిలుపునిచ్చారు. నేడు సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్లో సిపిఎం నాయకులతో కలిసి మహాసభల లోగోను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో కార్మికులు, రైతులు, పేదలు, కూలీలు మహిళలు దళితులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన సిపిఎం పోరాటం చేస్తుందని అన్నారు. జిల్లాలో కార్మికులకు కనీస వేతనాలు, చట్టపరమైన హక్కులు కావాలని, ప్రమాదాల్లో గాయపడిన కార్మికులకు అండగా నిలబడి పోరాటం చేస్తున్న పార్టీ గా సిపిఎం ఉందని అన్నారు. జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న ధరణి, భూ సమస్యలు పరిష్కారం చేయడంలో రైతాంగం తరుపున నిలబడి పోరాటం చేసిందని అన్నారు. దళితులు, మహిళలు,ఇతర వర్గాల సమస్యల పైన సిపిఎం పోరాటం చేసిందని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ముందుకు సాగుతున్న సిపిఎం మహాసభలను జయప్రదం చేయడం కోసం జిల్లా ప్రజానికం సహకరించాలని అన్నారు. రెండు రోజులపాటు జరిగే జిల్లా మహాసభలకు రాష్ట్ర జిల్లా నాయకులు ప్రతినిధులు హాజరుకానున్నారని అన్నారు. మహాసభలు జయప్రదం చేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే రాజయ్య ఏ మాణిక్యం జి సాయిలు జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి నాయకులు కృష్ణ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కల్హే ర్ పిట్లం రహదారికి మహార్దశ

**-అభివృద్ధికి 2.78 లక్షల రూపాయలు మంజూరు...**

కల్హే ర్ 16 అక్టోబర్ ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ నుంచి పొరుగు జిల్లా కామారెడ్డి లోని పిట్లం మండల కేంద్రానికి గత కొన్ని సంవత్సరాల మట్టి రోడ్డు నుంచి బీటీ రోడ్డుగా మార్చడానికి ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వడంతో రెండు మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు రోడ్డు యొక్క పొడవు 2.7 ఉన్నది . రోడ్డు యొక్క మొత్తం ఖర్చు 2.78 లక్షలు మంజూరు అయినట్లు జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ షెట్కర్ తెలపడం జరిగింది. ప్రొసిడింగ్ ఆర్డర్ కాపీ విలేకరులకు చూపించడం జరిగింది . రెండు జిల్లాల ప్రజలు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ శెట్కార్. జుక్కల్ శాసనసభ్యులు లక్ష్మీకాంతరావు.నాయకులకు ప్రజలు. ప్రజా నాయకులు. పార్టీ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు వెనువెంటనే పనులను ప్రారంభించాలని కోరుకుంటున్నారు.


GOVERNMENT OF TELANGANA
ABSTRACT



# గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించి ఉన్నత విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన

**-బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 16(ప్రజా జ్యోతి )**

మధ్యతరగతి కుటుంబంలో పుట్టి గురుకుల పాఠశాలలో సీట్లను పొంది ఉన్నత విద్యలో ప్రతిభ కనబరిచిన కుత్బుల్లాపూర్ కు చెందిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు విద్యార్థులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆధ్వర్యంలో నగరంలోని తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలువగా గురుకుల పాఠశాలలో చదివి ఉన్నటవిద్యలో రాణించిన వారిని కేటిఆర్ అభినందించారు. వివరాల్లోకి వెళితే... కుత్బుల్లాపూర్ 127 – రంగారెడ్డి నగర్ డివిజన్ వెంకట్రామిరెడ్డి నగర్ లో నివాసముండే మధ్యతరగతి కి చెందిన రాగి రామకృష్ణ ముదిరాజ్, లావణ్య దంపతులు జిరాక్స్ వ్యాపారం నిర్వహించుకుంటూ ముగ్గురు పిల్లలతో జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి స్వాతి, తరుణ్ తేజ్, శ్వేత అనే ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఉన్నత విద్యతో కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు తేవాలనే దృఢ నిశ్చయంతో.... రాగి స్వాతి అంకిరెడ్డిపల్లి గర్ల్స్ గురుకుల క్యాంపస్ లో ఆరవ తరగతి సీటు పొంది అక్కడే ఇంటర్మీడియట్ వరకు చదివి ఏ గ్రేడ్ తో జేఎన్టీయూ, సంగారెడ్డిలో బీ.టెక్ (సిఎస్ఎం) సీటు సాధించింది . అదేవిధంగా తరుణ్ తేజ్ తుర్కపల్లి క్యాంపస్ లో ఏడవ తరగతి సీటు సాధించి అక్కడే పదవ తరగతి పూర్తిచేసుకుని, మహేశ్వరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి జయశంకర్ భూపాలపల్లి ప్రభుత్వ మెడికల్ కాలేజీ నందు ఎంబీబీఎస్ సీటు సాధించాడు. చిన్న కూతురు అయిన



రాగి శ్వేత కుత్బుల్లాపూర్ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి లో సీటు సాధించి అక్కడే పదవ తరగతి పూర్తి చేసుకోగా, ప్రస్తుతం ఘట్కేసర్ లోని గురుకుల గర్ల్స్ క్యాంపస్ నందు ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తుంది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించి ఉజ్వల భవిష్యత్తును రూపొందించు కోవాలనుకునే నిరుపేద విద్యార్థుల కలలను నెరవేర్చాలని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ గురుకుల పాఠశాల సంఖ్యను పెంచి పౌష్టికాహారంతో కూడిన విద్య అందించారని, అలాంటి పాఠశాలలో చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన మీరు భవిష్యత్తులో మరింత ఎత్తుకు ఎదగాలన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు





**-నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొ రేషన్ లిమిటెడ్ అవగాహన సదస్సు**

**-నాగర్ కర్నూల్ స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 16( ప్రజా జ్యోతి ప్రతినిధి)**

బుధవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ మరియు ఎన్జీవోస్ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ . నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఈనెల 22 న తేదీన నిర్వహించబోయే సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ పై అవగాహన సదస్సుకు సరైన ప్రణాళికలతో సిద్ధం కావాలని స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ..... నాగర్ కర్నూల్ పార్లమెంట్ లోని ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పలు పథకాల పై నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్ మరియు ఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహించే అవగాహన సదస్సుకు, ఏర్పాట్లు, తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు నిరుద్యోగ యువతకు, ప్రభుత్వాలు అందించే పథకాలపై పూర్తిగా అవగాహన కల్పించే విధంగా అధికారులు సమాయత్తం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవోస్ ప్రతినిధి వెంకట్ ,నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్ చీఫ్ మేనేజర్లు చాగంటి, సురేష్, మేనేజర్ అశ్విని కుమార్,ఎల్ డి ఎం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిర్యాల రాఘవరావు

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి పిఏసి చైర్మన్ , శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ జన్మదినం ను పురస్కరించుకుని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదినం శుభాకాంక్షలు తెలియచేసిన సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు,మిరియాల ప్రితం తదితరులు పాల్గొన్నారు.



# నిర్మాణాలు జోరు ఆదాయం బేజారు

**- బోడుప్పల్ కార్పొరేషన్ లో వింత పరిస్థితి**

**- తక్షణమే గుర్తించి ఫెనాల్టీతో ఆదాయం పెంచుకోవాలి**



**మేడిపల్లి(ప్రజా జ్యోతి ) :**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలో నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి కానీ నిబందనలకు విరుద్ధంగా కొనసాగుతున్నాయి.మున్సిపల్ అధికారులు ఉన్నా లేనట్లుగా వ్యవహరిస్తూ నిర్మాణదారులు ఇష్టారాజ్యంగా కమర్షియల్ షెడ్ల నిర్మాణాలు,పరిమితులకు మించి అంతస్తులు నిర్మిస్తున్నారు.బోడుప్పల్ ప్రదాన రహదారి నుండి హుడా లక్ష్మీ నగర్ వెళ్ళే దారిలో సుమారు అయిదు వందల గజాలలో షెడ్డు నిర్మాణం చేపట్టారు.ఈ నిర్మాణం కేవలం మూడు రోజులలో దసర సెలవులు చూసుకొని పూర్తిచేసి పెయింట్ కూడ వేయడం జరిగింది.అలాగే కట్టమైసమ్మ వైన్స్ ఎదురుగా దర్జాగా నాలుగు అంతస్తులు నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ అదికారులకు ఎలాంటి పట్టింపు లేదు.బాలాజీ నగర్ వెళ్ళే దారిలో కూడ నాలుగు అంతస్తులు నిర్మించి పెయింటింగ్ వేయడం కూడ పూర్తయింది.ఇవి మచ్చుకు కొన్ని మాత్రమే ఇలాంటి నిర్మాణాలు కార్పొరేషన్ పరిదిలో అనేకంగా ఉన్నాయి.ఇలాంటి పర్మీషన్ లేని నిర్మాణాలు సంబందిత అదికారులకు తెలిసి జరుగుతున్నాయా,ఎవరైన ప్రజాప్రతినిధుల అండతోనా లేక చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారా అర్దం కాని విషయంగా మారింది.ఇప్పటికైనా పర్మీషన్ లేని నిర్మాణాలు గుర్తించి వాటికి తగిన ఫెనాల్టీ వేసి మున్సిపల్ ఆదాయం పెంచే విదంగా అదికారులు చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు తెలుపుతున్నారు.

# టీ ఎస్ యుటిఎఫ్ నాయకులు నూతన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు.



**కల్వ్ ర్. 16. అక్టోబర్. ప్రజా జ్యోతి**

డీఎస్సీ-2024లో ఎంపికైన నూతన ఉపాధ్యాయులకు కల్వేర్ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా స్వాగతం సుస్వాగతం అంటూ నూతన ఉపాధ్యా యులు స్వాగతించారు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన సంపూర్ణజ్ఞా విద్యను అందించగలమని. గ్రామీణ పరిసల వాతావరణం. వారి అవసరాల అనుకూలతను బట్టి నేటి విజ్ఞాన అభివృద్ధి చెందుతున్న అవశ్యకత సానుకూలంగా వారికి అర్థమయ్యేలా విద్యను అందించగలమని తెలిపారు

# మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

**-అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ**

**-మాలల ఆత్మగౌరవ సభ కరదీపికల విడుదల**



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 16( ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జడ్పీ హైస్కూల్లో నిర్వహించే మాలల ఆత్మగౌరవ వాల్ పోస్టర్లను బుధవారం అచ్చంపేట క్యాంప్ కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులతో కలిసి అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ మాలల ఆత్మగౌరవ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆత్మగౌరవ సభ ను విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు శ్రీశైలం సమితి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ముదిరాజుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**



**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి-అక్టోబర్ 16:**

ముదిరాజుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.బుధవారం నాగర్కర్నూల్ మండల పరిధిలోని పెద్ద ముద్దునూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ముదిరాజ్ సంఘం భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముదిరాజులు రాజకీయంగా, ఆర్థికంగా బలపడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని వారికి అండగా ప్రభుత్వం తరపున తాను ఉన్నానని భరోసా ఇస్తున్నానని అన్నారు.ప్రభుత్వం తరపున వచ్చే పథకాలు, రాయతీయులు అర్హులైన ప్రతి ముదిరాజ్ కుటుంబానికి లబ్ధి చేకూరేలా నాణ్యమైన చేప పిల్లలను పంపిణీ చేసే విధంగా పనిచేయాలని అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు,సంబంధిత అధికారులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజా ఉద్యమకారుడికి దక్కిన అరుదైన గౌరవం

**-విద్యార్థి దశ నుంచే పోరుబాట**

**-ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం**

**-క్రమశిక్షణ గల కాంగ్రెస్ కార్యకర్తగా పార్టీలో గుర్తింపు**

**-నేడు సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా బాధితులు స్వీకరించనున్న కేడెం లింగమూర్తి**

**రాయపోల్ అక్టోబర్ 16 ప్రజా జ్యోతి**

విద్యార్థి దశ నుంచే పోరుబాట పట్టి దళిత బహుజనుల సమస్యలపై విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై పోరాటం చేస్తూ హుస్నాబాద్ ప్రాంతంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాయకులు కేదం లింగమూర్తి. విద్యార్థి నాయకుడిగా మొదలుకొని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అంచలంచలుగా ఎదిగి నేడు సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టబోతున్న కేడెం లింగమూర్తి ప్రస్థానం. కేడం ఎంకమ్మ-లక్ష్మయ్య దంపతులకు నలుగురి సంతానంలో మూడవ సంతానంగా 10 అక్టోబర్ 1964 కేడం లింగమూర్తి జన్మించాడు. డిగ్రీ బిఏ పూర్తి చేశాడు. వీరి సొంత గ్రామం పోచమ్మ వాడ,హుస్నాబాద్ జిల్లా సిద్దిపేట. -వివిధ స్థాయిలో చేపట్టిన బాధ్యతలు: కాంగ్రెస్ పార్టీలో చేరిన 31 అక్టోబర్ 1984 చేరాడు.1980-81 లో హుస్నాబాద్ హైస్కూల్ స్టూడెంట్ యూనియన్ ప్రెసిడెంట్, యూత్ కాంగ్రెస్ ఇందుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి,1985 కాంగ్రెస్ సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ శతజయంతి ఉత్సవాలలో తన వంతు పాత్ర పోషించాడు.1988 గుంటూరు జిల్లా సూర్యలంకలో జరిగిన కాంగ్రెస్ పార్టీ రాజకీయ శిక్షణ శిబిరంలో 10 రోజుల శిక్షణ తీసుకోవడం జరిగింది.1990 తిరుపతిలో జరిగిన ప్లీనరీ సభకు ట్రేన్డ్ కాంగ్రెస్ కార్యకర్తగా కమిటీకి అధ్యక్షులుగా పనిచేయడం జరిగింది. 1989-90 నుంచి నియోజకవర్గ (ఏసిడిపి) అసెంబ్లీ కాన్స్టెన్సీ డెవలప్మెంట్ ఫండ్ మెంబర్ గా పనిచేయడం జరిగింది. 1991 లో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా పనిచేశారు. 1991 నుంచి జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులుగా 2006 వరకు పనిచేశారు. 2000 సంవత్సరం నుంచి 2016 వరకు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా కొనసాగారు. 2006 నుండి నాలుగు పర్యాయాలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కొనసాగారు. 2006 నుంచి 2011 వరకు హుస్నాబాద్ సర్పంచ్ గా పనిచేశారు. 2007 నుంచి నేటి వరకు బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ జాతీయ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. 2018 నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులుగా పనిచేస్తున్నారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్లీనరీ సమావేశాలు తిరుపతి,కలకత్త,సూరజ్, కుండు,ఢిల్లీ, బొంబాయిలలో జరిగిన జాతీయ స్థాయి సమావేశాలకుహాజరైనారు. కాంగ్రెస్ పార్టీలో లింగమూర్తి చేస్తున్న సేవలను గుర్తించి ప్రభుత్వం 10 అక్టోబర్ 2024 రోజున సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా ప్రకటించారు. 17 అక్టోబర్ 2024 రోజున పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్నారు. -సామాజిక సేవా కార్యక్రమాలు: హుస్నాబాద్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటులో లింగమూర్తి ఎంతో కృషి చేశారు. అలాగే హుస్నాబాద్ లో అంబేద్కర్ జీవిత చరిత్ర నాటకాన్ని ప్రదర్శించడంలో తన వంతు సహాయ సహకారాలు అందించిన వ్యక్తిగా నిలిచారు. 1988 లో అంబేద్కర్ హమాలి సంఘం గౌరవాధ్యక్షులుగా, 1989 లో అంబేద్కర్ తాపీ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులుగా 2023 లో హుస్నాబాద్ ఎలక్ట్రీషన్ ప్లంబర్ సంఘాల గౌరవాధ్యక్షులుగా కొనసాగుతున్నారు. 2018 లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ హుస్నాబాద్



నియోజకవర్గ కన్వీనర్ గా పనిచేశారు. తెలంగాణ రాష్ట్రంలో నూతన జిల్లాల ఏర్పాటు జరిగినప్పుడు కరీంనగర్ జిల్లాలోనే హుస్నాబాద్ కొనసాగించాలని, హుస్నాబాద్ ను రెవెన్యూ డివిజన్ ఏర్పరచాలని ఉద్యమం చేశారు. హుస్నాబాద్ ఆర్టీసీ బస్ డిపో ఎత్తేవేసినప్పుడు తిరిగి తీసుకువచ్చే కార్యక్రమంలో క్రియాశీలక పాత్ర పోషించడం జరిగింది. వైయస్ రాజశేఖర్ రెడ్డి బస్సు యాత్ర పాదయాత్రల సందర్భంగా హుస్నాబాద్ అభివృద్ధి కోసం ఎన్నో ఆర్జీలు పెట్టిన నిస్వార్థ సేవకుడు కేడం లింగమూర్తి.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక రకాల ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించిన నాయకుడిగా హుస్నాబాద్ ప్రాంతంలో నిలిచారు. చిద్రమవుతున్న రైతుల బతుకులు బాగుపడాలంటే మేట్ట ప్రాంతమైన హుస్నాబాద్ లో రిజర్వాయర్ కట్టాలని 2007 లో ఎన్టిపిసి బహిరంగ సభకు వచ్చిన ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డిని అతిథి గృహంలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వైయస్సార్ తప్పకుండా చేద్దామని మాట ఇచ్చారు. ముల్కనూర్ సొసైటీ బ్యాంక్ 50 సంవత్సరాల ఉత్సవాలకు వచ్చినప్పుడు 100 మీటర్ల బ్యానర్ తో అపర భగీరథుడు అని ఊరేగింపు నిర్వహిస్తే వైయస్సార్ దగ్గరకు పిలుచుకొని అభినందించాడు. అదే వేదికలో గౌరవెల్లి, గండి పల్లి రిజర్వాయర్ ను ఇస్తున్నానని ప్రకటన చేయడం జరిగింది.గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టు ముంపు బాధితుల పక్షాన ధర్నాలు అరెస్టులు కోర్టు కేసులలో తనదైన శైలిలో పేదల కోసం తన వంతు పాత్ర పరిపూర్ణంగా పోషించారు. హుస్నాబాద్ అభివృద్ధిలో డిగ్రీ కాలేజ్,100 పడకల ఆసుపత్రి,మెడికల్ కాలేజ్ కోసం మరియు హుస్నాబాద్ నియోజకవర్గనికి పరిశ్రమలు రావాలని నిరుద్యోగ యువతకు ఉపాది అవకాశాలు రావాలని తద్వారా ఇక్కడి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని తపనపడుతున్న ప్రజా నాయకుడికి అరుదైన గౌరవం దక్కింది. సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ పదవి రావడంలో సహకరించిన జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# బోడుప్పల్ మేయర్ కు దసర శుభాకాంక్షలు తెలిపిన గౌతమ్ నగర్ నూతన కమిటీ

**మేడిపల్లి(ప్రజా జ్యోతి ) :**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని గౌతమ్ నగర్ కాలనీకు ఇటీవల నూతన కమిటీని ఎన్నుకున్నారు.దసర పండగ పురస్కరించుకుని బుధవారం నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్,కార్పొరేటర్,కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు పోగుల నర్సింహ్మారెడ్డి,నాయకులు కొత్త కిశోర్ గౌడ్,దానగళ్ల యాదగిరిని కలిసి దసర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన అద్యక్ష,ప్రదాన కార్యదర్శులతో పాటు కార్యవర్గాన్ని మేయర్ శాలవాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ కాలనీ అద్యక్షులు బి.సారయ్య,ఉపాద్యక్షులు ఉపేందర్ చారి,ప్రదాన కార్యదర్శి ఇ.ముత్యాలు, సహయ కార్యదర్శి పి.బిక్షపతి,పి.మహేష్,కోశాదికారి బి.వెంకటేష్,ముఖ్య సలహాదారులు



ఎం.డి గఫూర్,యూత్ అద్యక్షులు ఎం.శివకుమార్,ప్రదాన కార్యదర్శి కిరణ్ కుమార్,కాలనీల వాసులు రహీం తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి











**-ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి-అక్టోబర్ 16:**

రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ఉండేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.బుధవారం తాడూరు మండల పరిధిలోని చర్ల ఇటిక్యాల గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్యం చెందకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి అమ్ముకోవాలని అన్నారు. సన్న వడ్లకు 500 బోనస్ ప్రకటించిన విధంగానే ప్రభుత్వం చెల్లిస్తుందని ధాన్యం కొనుగోలులో అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అధికారులు రైతులు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యమైన కంటి చూపును కలిగి ఉండాలి







**-జిల్లా వైద్యాధికారి కె.వి. స్వరాజ్య లక్ష్మి**

**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 16:**

ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన కంటి చూపును కలిగి ఉండాలని దృష్టి లోపాల నివారణ కొరకు పౌష్టికాహారంతో పాటు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కె.వి. స్వరాజ్య లక్ష్మి అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనంలో 102 వ గదిలో తెలంగాణ విజన్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శారీర అవయవాలలో అన్నిటి కంటే దృష్టి ప్రధానమని ప్రతి ఒక్కరు కంటి చూపు పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ విజన్ సెంటర్ లో ప్రతి బుధ,శుక్రవారాలు కంటి సిబ్బంది రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారని ఈ ప్రాంత ప్రజలు తప్పనిసరిగా ఉచిత కంటి ఆరోగ్య పరీక్ష సేవలను వినియోగించుకోవాలని అన్నారు.దృష్టి కలిగి ఉండుటకు ప్రతిరోజు భుజించే ఆహారంలో విటమిన్ ఏ సంబంధిత ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు.ఆప్తాలాబిక్ అధికారి కొర్ర బాలాజీ ఆధ్వర్యంలో పూర్తి దృష్టిలోపం,కంటిలో క్యాటరాక్టు పోర కలిగిన 12 మందిని మహబూబ్నగర్ లయన్స్ రామిరెడ్డి కంటి ఆసుపత్రికి ప్రత్యేక అంబులెన్సులో రోగులను పంపించారని వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప జిల్లా ఆరోగ్య శాఖాధికారి ఎం. వెంకట దాస్,ప్రోగ్రాం అధికారి డాక్టర్.ఏ.శ్రీనివాసులు ఆప్తాలాబీక్ అధికారి కొర్ర బాలాజీ,వెంకటేష్, వెంకటస్వామి,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీడీసీఎల్ కార్యాలయ డివిజనల్ ఇంజనీర్ గా కృష్ణయ్య బాధ్యతలు

**-సన్మానించిన పట్టణ 10వ వార్డ్ కౌన్సిలర్ గోవిందు రవి**



**హుస్నాబాద్, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):**

హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని టీజీ ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో హుస్నాబాద్ ఆపరేషన్ డివిజనల్ ఇంజనీర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కృష్ణయ్య ను బుధవారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ 10వ వార్డ్ కౌన్సిలర్ గోవిందు రవి పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానించారు. నూతన డిఇ కృష్ణయ్య నూతనంగా బాధ్యతలు చేపట్టడం పట్ల డివిజనల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలుకుతూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# దళితులపై దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి-అక్టోబర్ 16:**

పాపగల్లు దళితులపై దాడి చేసిన అగ్రవర్ణాలపై అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని వెంటనే అరెస్టు చేయాలని డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము భరత్ డిమాండ్ చేశారు. బుధవారం తాడూరు మండలం పాపగల్ గ్రామం లో కొమ్ము భరత్ ఆధ్వర్యంలో దళిత హక్కుల పోరాట సమితి సభ్యులు సందర్శించి బాధిత దళితులతో మాట్లాడి ఘటన వివరాలను అడిగి తెలుసుకుని బాధిత దళితులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొమ్ము భరత్ మాట్లాడుతూ పండుగ ఉత్సవాలలో దళితులకు పాల్గొనే స్వేచ్ఛ నేటికీ 21వ శతాబ్దంలో సైన్స్ టెక్నాలజీ సాంకేతి రంగాలలో ఎంతో అభివృద్ధి చెందుతున్నా గ్రామీణ ప్రాంతాలలో అంటరానితనం,కుల వివక్ష కొనసాగుతునే వుంది అనేందుకు ఈ ఘటన నిదర్శనమని అన్నారు.తక్షణమే పోలీసు యంత్రాంగం పాపగల్ ఘటనపై వచ్చిన ఫిర్యాదు ప్రకారం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దోషులను వెంటనే అరెస్టు చేయాలని,బాదితులకు రక్షణ కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కే. రాము,లక్ష్మయ్య,భీమయ్య,కే. లక్ష్మణ్,మల్లేష్,కే. శ్రీశైలం,మహేష్,జోగు నాగయ్య,జంబుల శ్రీశైలం, రవి,వెంకట్ రాములు,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# పదిమంది నూతన ఉపాధ్యాయుల నియామకం



జహీరాబాద్, అక్టోబర్ 16( ప్రజా జ్యోతి న్యూస్ )

డీఎస్సీ 2024 ద్వారా ప్రభుత్వం నూతన ఉపాధ్యాయుల నియామకంలో భాగంగా ఝరాసంగం మండలంలోని వివిధ ప్రాథమిక ప్రాథమికోన్నత మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 మంది నూతన ఉపాధ్యాయులను నియమించడం జరిగింది. నియామకమైన ఉపాధ్యాయు లను మండల విద్యాధికారి శ్రీనివాస్ టి ఎస్ యు టిఎఫ్, టిపిటిఎఫ్ పి అర్ టి యు తదితర సంఘ నాయకులతో కలిసి వారికి జాయినింగ్ ఆర్డర్లు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థు లకు మెరుగైన విద్యను అందించాలని వారితో కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ నాయకులు జగన్మోహన్,. వై అమృత్, ఇమ్మానియేల్, మెరీనా, టి పి టి ఎఫ్ అమర్నాథ్ ,స్టాలిన్జీ జివన్ రావు, జనార్దన్ రెడ్డి, పి ఆర్ టి యు నుంచి శంకర్ , కంప్యూటర్ ఆపరేటర్ శివ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు



జహీరాబాద్, అక్టోబర్ 16( ప్రజా జ్యోతి న్యూస్ )

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని ఝరాసంగం తహసిల్దార్ తిరుమలరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో తహసిల్దార్ ,ఎంపీడీవో కార్యాలయాల ఆవరణంలో మొక్కలను నాటి చెట్లకు నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చని చెట్లు ద్వారా ఎంతో మేలు జరుగుతుందని మొక్కలతోనే స్వచ్ఛమైన గాలి మానవ మనుగడ సాధ్యమ వుతుందని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ఈ కార్ర్యమంలో తహసిల్దార్ తిరుమలరావు, ఎంపీడీఓ సుధాకర్, అర్ ఐ రామారావు, సర్వే నర్సింలు సిబ్బంది సూచిత్, భాగ్యలక్ష్మి రేణుక ,మల్లేష్, లక్ష్మి నారాయణ నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# చదువుకునే సమయంలో చెడు ఆలోచనలకు తావియ్యకూడదు






**- సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి**
**-అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి**
**-గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు**
**-హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్**

హుస్నాబాద్, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):

విద్యార్థిని విద్యార్థులు చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదని హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్ అన్నారు. బుధవారం పట్టణంలో ఉన్న సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి హుస్నాబాద్ షీటీమ్ బృందం తోకలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి వివరించారు. ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత తెలిపారు. సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కల్పించారు. గతంలో జరిగిన నేరాల గురించి, నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి, మహిళలు గృహహింసకు వరకట్నం గురించి శారీరకంగా, మానసికంగా హింసించే తదితర అంశాల గురించి స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. విద్యార్థులు యొక్క గోల్ గురించి, అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, తదితర అంశాల, చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశ చాలా కీలకమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100 కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ నరసింహారెడ్డి, అధ్యాపకులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ కొనుగోలును నిషేధించాలి





**-ఒకపక్క వరి ధాన్యం.. మరో ప్రక్క పత్తి**
**-జీరో దందా ద్వారా మార్కెట్ చెక్ పోస్ట్ దాటుతుంది**
**- అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఆదాయానికి గండి, రైతుకు నిలువు దోపిడి**
**-భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి**

హుస్నాబాద్, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):

హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న అతి పెద్ద మార్కెట్ యార్డ్ లో సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో పట్టణ వ్యాపారస్తులు బహిరంగ కొనుగోలు చేస్తున్నారని తక్షణమే బహిరంగ కొనుగోలును నిలిపివేయాలని భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ గతంలో ఒక అధికారి ఉంటే మరొక అధికారి ఉండకపోయేదన్నారు. కానీ ఇప్పుడు మార్కెట్ కార్యదర్శి, మార్కెట్ సూపర్వైజర్ ఉన్నారని అయిన బహిరంగ కొనుగోలు, వ్యాపారస్తులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. కేవలం అర మీటర్ లోపల ఉన్న మంత్రి, స్థానిక శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్ పట్టించుకోవాలని, రైతులకు న్యాయం చేయాలని, బహిరంగ కొనుగోలను నిషేధించి వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేసి మార్కెట్ యార్డ్ లోనే క్రయవిక్రయాలు జరిపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సాంగ్ మండల శాఖ అధ్యక్షులు జనగామ సంపత్ రావు, కార్యదర్శి కవ్వ ఆదిరెడ్డి, వెంకటేష్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

**-డ్రైవర్ నిర్లక్ష్యం అతివేగంతో  అక్కడికక్కడ ఏడుగురు మృతి.!!**





**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 16**

శివంపేట మండల కేంద్రంలోని ఉసిరిక పల్లి చెక్కర ఫ్యాక్టరీ సమీపంలో డ్రైవర్ నిర్లక్ష్యం అతివేగంతో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.డ్రైవర్ మినహా కారు లోని ప్రయాణికులంతా ప్రాణాలు కోల్పోయారు.గాయపడిన డ్రైవర్ నంసింగ్ నీ 42 ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన వారు శివంపేట మండలంలోని భీమ్లా తండా శాంతి 38 అమ్ము 12, సీతారాం తండా అనిత 35 హిందూ 15, శ్రావణి 12, తాళ్లపల్లి తండా శివారం 56 దుర్గి 45 మృతి చెందారు. సంఘటన స్థలానికి తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి, శివంపేట ఎస్సై మైపాల్ రెడ్డి, సిఐ రామకృష్ణ,శివంపేట మండల పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ లు సంఘటన స్థలానికి చేరుకున్నారు.మృతి చెందిన వారిని పోస్టు కు తరలించారు.

## పగిలిపోయిన బి టి రోడ్డు అంచును బాగు చేసుకున్న గ్రామ యువకులు

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) 16:**

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని వాల్య నాయక్ తాండ గ్రామపంచాయతీ పరిధిలో వర్షపు నీటి ప్రవాహానికి కల్వర్టు దగ్గరలో బీటీ రోడ్డు అంచు మొత్తం పోవడంతో ఆటోలు ,బండ్లు బీటీ రోడ్డు ఎక్కాలంటే ఇబ్బందిగా మారడంతో గ్రామ యువకులు బాబి, రాజు, రాహుల్ తలో చేయి వేసుకుని ఆ రోడ్డును బాగు చేసుకుందామని అందరూ కలిసి పగిలిపోయిన బి టి రోడ్డు అంచులకు సిమెంటు రోడ్డు వేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ అధ్యక్షుడు హనుమంత్, భాస్కర్,రాము, సచిన్,దశరథ్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## జాయింట్ కలెక్టర్ లింగ్యా నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు

**-చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి**

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 16 :**

వికారాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ లింగ్యా నాయక్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...వికారాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ గా మీ బాధ్యతలను నిరుపేద ప్రజలకు ఎల్లప్పుడూ అవసరపడేలా చూడాలని తెలిపారు.అలాగే మీ కార్యాలయనికి రైతులు,ప్రజలు ఎవ్వరు వచ్చిన సొంత కుటుంబ సభ్యులుగా చూసుకొని మీ అమూల్యమైన సమయం కేటాయించి వారి సమస్యలను తీర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సత్తినేని సుధాకర్ రెడ్డి,కుల్కచర్ల,చౌడాపూర్ ఉమ్మడి మండలాల మాజీ జడ్పీటీసీ కాట్రావత్ రాందాస్ నాయక్,మక్తవెంకటాపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ తనయుడు చిలకల శంకర్,మక్త వెంకటాపూర్ తండా మాజీ వార్డు సభ్యులు విస్లావత్ రమేష్ నాయక్,విస్లావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

**-మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,**



**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 16**

శివంపేట మండలంలోని ఉసిరికపల్లి వద్ద జరిగిన రోడ్ ఆక్సిడెంట్ లో రత్నపూర్, ఉసిరికపల్లికి చెందిన గిరిజన సోదరులు మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా  మృతుల కుటుంబాలను పరామర్శించి  మనో దర్యం తెలుపుతూ తక్షణ సహాయం క్రింద తన స్వంత నిధులనుండి 25000 రూపాయల ఆర్థిక సాయం అందచేయడం జరిగింది,వారి వెంట మాజీ గ్రంధాలయం చెర్మన్ చంద్రగౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమణ గౌడ్ ఉన్నారు,

## జిల్లా సొసైటీ డైరెక్టర్ గా ఎన్నికైన మొగులయ్యకు

**-శుభాకాంక్షలు తెలిపిన మందిపాల్ వెంకట్**




**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) 16 :**

పరిగి నియోజకవర్గ పరిధిలోని కులకచర్ల మండల సొసైటీ చైర్మన్ మొగులయ్య ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపాల్ వెంకట్ సొసైటీ చైర్మన్ మొగులయ్యను కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య మాట్లాడుతూ రైతులకు సొసైటీ ద్వారా తాను చేస్తున్న సేవలను గుర్తించి తనకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డైరెక్టర్ గా  స్థానం కల్పించడం వల్ల మరింత బాధ్యత పెరగడమే కాకుండా జిల్లాలో కులకచర్ల మండల సొసైటీని ప్రథమ స్థానంలో ఉంచుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగాని అంజనేయులు,కామునిపల్లి వెంకట్,చిన్న వెంకట రాములు,మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# బి టి రోడ్డు మంజూరు అవ్వడం పట్ల ఆనందం

**-వ్యక్తపరుస్తున్న చాకల్ పల్లి గ్రామస్తులు**



**చౌదాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 16 :**

వికారాబాద్ జిల్లా చౌదాపూర్ మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామానికి ఫతేపూర్ నుంచి వచ్చే మార్గానికి బీటీ రోడ్డు లేక చాకల్ పల్లి గ్రామస్తులు చాలా ఇబ్బందులకు గురవుతున్నామని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దృష్టికి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ శేఖర్ తీసుకెళ్లడంతో ఫతేపూర్ నుంచి చాకల్ పల్లి వరకు బి టి రోడ్డును మంజూరు చేయించడం జరిగింది. బి టి రోడ్డు మంజూరావడం పట్ల గ్రామ మాజీ సర్పంచ్ శేఖర్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకోవడం జరిగింది.గ్రామస్తులు అంతా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణయ్య,రాములు, లక్ష్మణ్,నిర్సబ్ తండా మాజీ సర్పంచ్ రాజు నాయక్, వెంకటయ్య, యాదయ్య, పరమేష్,కిషన్,గోన్య,అంజయ్య,శ్రీనివాస్ గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొనడం జరిగింది.

# బి ఎల్ ఓ లతో సమావేశం

**- నిర్వహించిన తహసిల్దార్ వెంకటేష్**



**బషీరాబాద్ అక్టోబర్ 16 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం రోజు తహసిల్దార్ వెంకటేష్ బి ఎల్ఓ లతో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ వలసదారులై ఎవరైనా పేర్లు, మరణించిన వారి పేర్లు ఓటర్ లిస్ట్ లో ఉంటే తొలగించాలని అన్నారు, నూతనంగా పెళ్లయినవారివి చేర్చుకోవడం గాని, తొలగించడం గాని సరి చేసుకోవాలని సూచించారు. ఎవరైనా 18 సంవత్సరాల నిండినవారు ఉంటే మీ సేవలో అప్లికేషన్ చేసుకోవాలి లేదా వచ్చే నెలలో నేరుగా అప్లికేషన్ పెట్టుకోవచ్చని బి ఎల్ వో లకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఒలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**-బిజెపి వికారాబాద్ జిల్లా కార్యదర్శి సారా జగన్**

**నవాబుపేట్ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)**



వికారాబాద్ జిల్లా నవాబు పేట్ మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలకు ప్రజావాణి కార్యక్రమం పై అవగాహన కల్పించాలని బిజెపి వికారాబాద్ జిల్లా కార్యదర్శి సారా జగన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లా పరిధిలోని నవాబు పేట్ మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీల ప్రజలకు ప్రజావాణి కార్యక్రమం మండల స్థాయిలో ప్రతి సోమవారం జరుగుతుందని అవగాహన లేక కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదులు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. సామాన్య ప్రజలకు అవగాహన కల్పించి వికారాబాద్ జిల్లా పరిధిలోని ఆయా మండలాలలో ఏ మండలం ప్రజలు ఆ మండలంలోని ప్రజావాణి కార్యక్రమంలో వారి సమస్యను తెలుపుకునేందుకు దరఖాస్తులు ఇచ్చే విధంగా ప్రజలలో చైతన్యం కలిగించాలన్నారు. గ్రామాల నుండి ప్రజలు మండల పరిధిలో ఫిర్యాదు ఇస్తే చర్యలు తీసుకోవడం లేదని వెళుతున్నారా...? లేక అవగాహన లేక వెళుతున్నారా...? మండల అధికారులు గమనించి ఆయా గ్రామపంచాయతీలలోని ప్రజలకు ప్రజావాణి పై అవగాహన తీసుకురావాలని తెలిపారు.

# చిరుత పులి కలకలం

**-పులే.. వచ్చింద**
**- ఎద్దుపై దాడితో నిర్ధారణ**
**- సమీప ప్రజలు జాగ్రత్తగా ఉండాలి**
**- అటవీ, పోలీసు అధికారుల సూ చన**

**యాలాల్ అక్టోబర్ 16 ప్రజా జ్యోతి!**



పొలం వద్ద కట్టేసి ఉన్న ఎద్దుపై దాడి జరిగింది. ఈ దాడిలో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. అయితే ఎద్దుపై చోటు చేసుకున్న గాయం చిరుత పులి జంతువుది అయి ఉంటుందని, పొలంలో కూడా పులి అడుగులు కనిపించడం కలకలం రేపుతోంది. ఈ సంఘటన యాలాల మండలం రేళ్లగడ్డ తాండాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే తాండాకు చెందిన మూడవత్ గోప్యా నాయక్ తన ఎద్దులు, ఆవులను ఊరిబయట ఉన్న పొలం వద్ద రోజు మాదిరిగానే కట్టేసి వెళ్లిపోయారు. బుధవారం ఉదయం వచ్చి చూసే సరికి ఓ ఎద్దు గాయాలతో మృతి చెందింది. గాయంపై క్రూర జంతువు దాడి చేసినట్లు గాయాలు ఉన్నట్లు గుర్తించారు. దీనికి తోడు పొలంలో పులి, లేదా హైనా జంతువు అడుగులు కనిపించడంతో భయాందోళనకు గురయ్యారు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సంబంధిత శాఖ అధికారులు, ప్రభుత్వం ఈ సంఘటనను దృష్టిలో ఉంచుకుని రక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఎద్దు మృతిపై కుటుంబ సభ్యులు రోధించారు. తమను ఆదుకోవాలని కోరారు.

తాండూరు నియోజకవర్గంలో పులి సంచారం జరుగుతున్నట్లు నిర్ధారణ అయ్యింది. ఈ సంఘటన మండలంలో తీవ్ర కలకలం రేపింది. విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు, యాలాల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. డీఎఫ్ఓ పొలంలో ఉన్న జంతువు పాద ముద్రలను పరిశీలించి చిరుతపులికి చెందినవిగా గుర్తించారు.

# ధారూర్ సీఐ గా రఘు రాములు

**ధారూర్ అక్టోబర్ 16(ప్రజా జ్యోతి)**



ధారూర్ సీఐ గా రఘు రాములు నియమితులు అయ్యారు.బదిలీలలో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న సీఐ భీమ్ కుమార్ ను వికారాబాద్ టౌన్ సిఐగా ఉన్నత అధికారులు నియమించారు.

# వికారాబాద్ పట్టణ సీఐగా భీమ్ కుమార్

**వికారాబాద్ ప్రతినిధి అక్టోబర్ 16(ప్రజా జ్యోతి):**



జిల్లాలో ఇద్దరు సిఐల బదిలీ చేసినట్లు జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి తెలిపారు. ధారూర్ రూరల్ సిఐ గా విధులు నిర్వహిస్తున్న భీమ్ కుమార్ వికారాబాద్ పట్టణ సీఐగా బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. అదేవిధంగా సిసిఎస్ లో పనిచేస్తున్న రఘురాములు ధారూర్ రూరల్ సిఐ గా బదిలీపై వెళ్లారు. వీరు బుధవారం విధులలో చేరారు.

# సిద్దిపేట అభివృద్ధికి కృషి చేయాలి

**- సిద్దిపేట కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షుడు గుండేడి శ్రీనివాస్**

**- గాంధీ భవన్ లో పీసీసీ అధ్యక్షుడు, మంత్రులను కలిసి విజ్ఞప్తి**

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :**

సిద్దిపేట అభివృద్ధికి కృషి చేయాలని సిద్దిపేట కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షుడు గుండేడి శ్రీనివాస్ కోరారు. హైదరాబాద్ గాంధీ భవన్ లో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా సమీక్ష సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు దామోదర రాజనర్సింహా,పొన్నం ప్రభాకర్ గౌడ్ లను మర్యాద పూర్వకంగా కలిశారు. సిద్దిపేట అభివృద్ధికి కృషి చేయాలని, పార్టీ కోసం కష్టపడ్డ వారికి నామినేటెడ్ పదవుల్లో మొదటి ప్రాధాన్యత కల్పించాలని వారిని కోరినట్లు బుధవారం ఆయన తెలిపారు.



# వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు



**-జోగిని అనురాధ, ప్రవీణ్ గౌడ్ లు బోనాలతో నృత్యాలు చేస్తు ఊరేగింపు**

**శామీర్ పేట్, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి)**

డోలు దరువు శివసత్తుల పూనకాలతో ఎంతో ఉత్సాహంగా శ్రీ రేణుక ఎల్లమ్మతల్లికి బోనాలను అంగరంగ వైభోగంగా నిర్వహించారు. బుధవారం మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి



7వ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి బోనాలను చేశారు. గ్రామం నుంచి శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి, మాతమ్మలకు రెండు బోనాలను గౌడ కులస్తులతో పాటు గ్రామంలోని భక్తులు బోనాలను తీసుక వెళ్లి సమర్పించారు. జోగిని అనురాధ. ప్రవీణ్ గౌడ్ల లు బోనాలు ఎత్తుకుని నృత్యాలు చేస్తు ఊరేగింపు నిర్వహించారు. అలాగే అమ్మవారికి ఒడిబియ్యం పోసి మొక్కులను తీర్చుకున్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## మహిళ అదృశ్యం


**అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి)**



అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ అదృశ్యం అయిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది ఒడిశా రాష్ట్రం నబరంగపూర్ జిల్లా పాపదహండి మండలం గబ్బర్ల గ్రామానికి చెందిన అశ్విన్ కంద్ పన్,రింకి కంద్ పన్ ఇరువురు భార్య భర్తలు.వీరు బ్రతుకుతెరువు కోసం రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండలం బందరావిరాల గ్రామానికి వచ్చి కూలిపనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు.ఈ క్రమంలో అశ్విన్ కందుపన్ అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ కు చేరుకొని తన భార్య రింకీ కందుపన్(24) మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయం నుండి కనిపించడం లేదని,పరిచయస్తుల ఇండ్ల వద్ద, పరిసర ప్రాంతాల్లో వెతికిన ఫలితం లేకపోవడంతో అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. మిస్సింగ్ కేస్ నమోదు చేసుకొని అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు చేపడుతున్నట్లు సబ్ ఇన్స్పెక్టర్ డి.కరుణాకర్ రెడ్డి తెలిపారు.

## యాన్యువల్ ధరల సర్దుబాట్లను ప్రకటించిన డీహెచ్ఎల్

**ముషీరాబాద్, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి) :**



ప్రముఖ ఇంటర్నేషనల్ ఎక్స్ప్రెస్ సర్వీస్ ప్రొవైడర్ డిహెచ్ఎల్ ఎక్స్ప్రెస్ ధరల సర్దుబాట్లను ప్రకటించినట్లు డీహెచ్ఎల్ ఎక్స్ప్రెస్ ఎస్.వి.పి దక్షిణాసియా ఆర్.ఎస్ సుబ్రమణియన్ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారత్ లో సగటు పెరుగుదల 6.9 శాతంగా ఉండనుందని తెలిపారు. లాజిస్టిక్స్ ల్యాండ్ స్కేప్ పై భౌగోళిక రాజకీయ డైనమిక్స్, సప్లై చెయిన్ అంతరాయాల ప్రభావం కొనసాగుతూ ఉన్నప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా స్థిరమైన, నమ్మదగిన సేవలను అందించడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. ద్రవ్యోల్బణం, కరెన్సీ డైనమిక్స్ తో పాటు నియంత్రణ, భద్రతా చర్యలకు సంబంధించిన పరిపాలనా వ్యయాలను పరిగణనలోకి తీసుకుని డీహెచ్ ఎల్ ఎక్స్ ప్రెస్ వార్షిక ప్రాతిపదికన ధరలను సర్దుబాటు చేస్తుందన్నారు. డిహెచ్ఎల్ ఎక్స్ ప్రెస్ 220 కి పైగా దేశాల్లో సేవలు అందిస్తుందన్నారు. ఇతర సమాచారం కొరకు తమ వెబ్ సైట్ https://www.dhl.com/in-en/home.htmlను సందర్శించాలన్నారు.

## బషీరాబాద్ మండలంలోని అడవి ప్రాంతంలో చిరుత సంచారం

**బషీరాబాద్ అక్టోబర్ 16 ప్రజా జ్యోతి**

యలాల్ మండలంలో రేళ్ల గడ్డ తండాలో ఒక ఎద్దు పై దాడి చేయడం జరిగింది ఈ దాడిలో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. ఆ చిరుత ప్రస్తుతం బషీరాబాద్ మండలంలో అడవి ప్రాంతంలో తిరుగుతున్నదని అటవీశాఖ అధికారులు ఒంటరిగా ఎద్దులు మేపడానికి, మేకలు మేపడానికి, పొలాలకు వెళ్లడానికి అడవి ప్రాంతంలో వెళ్లడానికి జాగ్రత్తగా వెళ్లాలని అడవి శాఖ అధికారులు తెలియజేస్తున్నారు ఇట్టి విషయాన్ని గ్రామాలలో ప్రతి ఒక్కరికి తెలిసేటట్లు టామ్ టామ్ (డప్పు సాటింపు) వేయించాలని అనవసరంగా అడవి ప్రాంతంలో వెళ్లారాదని అటవీ శాఖ అధికారులు సూచిస్తున్నారు.

## రాయికోడ్మండలంలో జోరుగాబిజెపిసభ్యత్వనమోదు



**సంగారెడ్డి అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)**

రాయికోడ్ మండల కేంద్ర గ్రామాల్లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. మండల అధ్యక్షుడు నాగరాజు నేతృత్వంలో ఇంటింటికి తిరిగి సభ్యత్వం నమోదు చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బిజెపిని సంస్థగతంగా బలోపేతం చేయడం, పార్టీకి నూతన వర్గాలని చేర్చడంలో కీలకంగా మారిందని అన్నారు. గ్రామస్తులు ఈ కార్యక్రమానికి మంచి స్పందన ఇస్తున్నారని, బిజెపి బలోపేతం కోసం సంస్థాగత చొరవలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజల్లో ఆసక్తిని రేకెత్తిస్తూ, పార్టీ కార్యకర్తలు, నాయకులు ఒకటిగా పని చేస్తూ, బిజెపి ఆదర్శాలను గ్రామస్తులకు వివరిస్తున్నారు. జిల్లాలోనే అందోల్ నియోజకవర్గం మొదటి స్థానంలో నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అనంతరమ్ కుల్కర్ణి, ఆందోల్ నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ జగదీశ్వర్ పటేల్, బసవరాజ్, సిద్దేశ్వర్, రవిశంకర్, మాజీ సర్పంచ్ విఠల్ రెడ్డి, వీరన్నపాటేల్, మండల అధ్యక్షుడు నాగరాజు, సిద్ధప్ప డాక్టర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాలేదని పోలీస్ స్టేషన్లో భార్య ఫిర్యాదు

**కేశంపేట అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)**



సూరారం గ్రామానికి చెందిన గడ్డల యాదగిరి వయసు 37 సంవత్సరాలు ఆతని భార్య గడ్డల లక్ష్మమ్మ వయసు 30 సంవత్సరాలు వీరిద్దరూ కలిసి లక్ష్మమ్మ తల్లి గారు ఊరు అయినా కేశంపేట మండల పరిధిలోని దత్తయ్యపల్లి గ్రామానికి దసరా పండుగ కని ఈ నెల 12 తారీకునాడు దసరా పండుగకు దత్తాయపల్లి గ్రామానికి వచ్చారు అయితే గడ్డల యాదగిరి మరుసటి రోజు 13 తారీకు నాడు ఉదయం 10:30 గంటలకు భార్య అయినా లక్ష్మమ్మతో హైదరాబాద్ వెళ్లి వస్తానని చెప్పి నా వ్యక్తి రాకపోవడంతో చుట్టుప్రక్కల ఊర్లలో వెతికి బంధువులతో అడిగి తెలుసుకున్నారు కానీ ఎవరు కూడా రాలేదని చెప్పడంతో ఇట్టి విషయమై 16 తారీకున అతని భార్య లక్ష్మమ్మ కేశంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# సిర్గాపూర్ మండలానికి 24 మంది నూతన ఉపాధ్యాయులు



సిర్గాపూర్ అక్టోబర్ 16(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎంఈవో నాగారం శ్రీనివాస్ బుధవారం మాట్లాడుతూ...సిర్గాపూర్ మండలానికి 24 మంది నూతన ఉపాధ్యాయులు వచ్చినట్లు ఎంఈవో ఎన్.శ్రీనివాస్ తెలిపారు. సిర్గాపూర్ మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో కొత్త టీచర్ల నియామక పత్రాలను సంబంధిత పరిశీలనా అధికారిణి మంజులాదేవి, మహేందర్, సీఆర్పీ శివకుమార్ పరిశీలించారు. అనంతరం నూతన ఉపాధ్యాయులను మండలంలోని వివిధ పాఠశాలల్లో ఉన్న ఖాళీ స్థానాల్లో నియమిస్తూ జాయినింగ్ ఆర్డర్లు అందజేశామని మండల విద్యాధికారి శ్రీనివాస్ అన్నారు.

# వాసర్ లో ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేసిన మంత్రి



సిర్గాపూర్ అక్టోబర్ 16(ప్రజాజ్యోతి)

:సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని వాసర్ శివారులో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డితో కలిసి శంఖు స్థాపన చేశారు. అంతకుముందు మంత్రికి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతించారు. ఈ మేరకు భూమిపూజ వేదమంత్రాలతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఛైర్మన్ నిర్మలారెడ్డి, ఆర్ అండ్ బి అధికారులు, రెసిడెన్షియల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

**-బీజేవైఎం రాష్ట్ర స్టడీ సర్కిల్ కన్వీనర్ కన్నెబోయిన రాము యాదవ్**

**ముషీరాబాద్, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి) :**



గత కొన్ని సం.లుగా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ వెంటనే చెల్లించాలని బీజేవైఎం రాష్ట్ర స్టడీ సర్కిల్ కన్వీనర్ కన్నెబోయిన రాము యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సం.ల నుండి పేరుకుపోయిన బకాయిలు సుమారు రూ.7,500 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సుమారు సంవత్సర కాలం కాబోతున్నప్పటికీ పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ చెల్లించకపోవడం బాధాకరం అన్నారు. అది పేద విద్యార్థులపై గుదిబండగా మారుతుందన్నారు. విద్యార్థులు తమ కోర్సులను పూర్తి చేసి రెండు, మూడు సం.లు పూర్తి అయినప్పటికీ ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించక పోవడంతో కాలేజీలో యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వలేకపోవడంతో విద్యార్థులు ఉన్నత చదువుకు వెళ్లలేక, ఉద్యోగాలు చేయలేక సతమతం అవుతున్నారని అన్నారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ప్రవర్తించడం సిగ్గుచేటన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ అనేది ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల యొక్క హక్కు అని, ఆ హక్కుని విద్యార్థులకు దూరం చేయాలనే దురాలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నట్టు రాష్ట్ర విద్యార్థులు అర్థం చేసుకోవాలన్నారు. అదేవిధంగా 2023-24 విద్యా సం.నికి ప్రైవేట్ యాజమాన్యాలు గత నాలుగు సం.ల నుంచి స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించక పోవడంతో ప్రైవేట్ యాజమాన్యాలు కళాశాలలో పనిచేసిన అధ్యాపకులకు జీతాలు ఇవ్వలేక కళాశాల నడపలేని పరిస్థితులలో యాజమాన్యాలు ఉన్నాయన్నారు. ఇప్పటికే పలుమార్లు ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ చెల్లించాలని ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ఇలాంటి ప్రయోజనాలు లేకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు తరగతులు నిర్వహించే పరిస్థితులు లేవని తెలియజేసినప్పటికీ ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండడం అతి బాధాకరం అన్నారు. ఒకవేళ ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు చేతులు ఎత్తేసినట్లయితే ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల భవిష్యత్తు రోడ్డు మీద పడడం ఖాయం అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు మంత్రులను, ఎమ్మెల్యేలని ఎక్కడికక్కడ అడ్డుకోకపోతే ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించే పరిస్థితుల్లో లేదని హెచ్చరించారు. ఉన్న విద్యకు దిక్కు లేదు గాని ఉన్నత విద్య పేరుతో ప్రవేట్ విద్యా విశ్వ విద్యాలయాన్ని కొంతమంది ఉన్నత వర్గాలకు లాభం జరిగేలా, ఇంటర్నేషనల్ ఒప్పందాలతో స్కిల్ యూనివర్సిటీల పేర్లతో ఈ రాష్ట్ర విద్యార్థి లోకాన్ని నిట్టనేలుగా మోసం చేయడమే కాకుండా, ప్రభుత్వ విశ్వవిద్యాలలకు ఇప్పటివరకు శాశ్వత వైస్ ఛాన్సలర్లను నియమించకుండా, తాత్కాలిక ఇన్చార్జి వైస్ ఛాన్సలర్లను నియమించి చేతులు దులిపేసుకోవడం చేతగాని ప్రభుత్వానికి నిదర్శనం అన్నారు.

# విద్య, వైద్య రంగాల అభివృద్ధి కి ప్రత్యేక కృషి





**-రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**-పుల్కల్ మండలం బస్వాపూర్ లో రూ.125 కోట్లతో సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన**

**సంగారెడ్డి, జిల్లా. పుల్కల్ మండల్ ప్రజాజ్యోతి అక్టోబర్ 16 , :-**

అందోల్ నియోజకవర్గంలో విద్యా వైద్య రంగాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం పుల్కల్ మండలం బస్వాపూర్ లో 125 కోట్లతో 33 ఎకరాలలో నిర్మించనున్న సమీకృత గురుకుల పాఠశాల భవనాల నిర్మాణానికి జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్, టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అందోల్ ప్రాంతం విద్య వైద్య రంగాలలో అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయాల లో గెలుపు ఓటములు సహజమని గతంలో సమైక్య రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో నియోజకవర్గంలో మూడు పాలిటెక్నిక్ కళాశాలలు, సుల్తాన్పూర్ జేఎన్టీయూ కళాశాల, టెక్మల్, అలాదుర్గ రేగోడు మండలాలలో మోడల్ పాఠశాలలు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ ప్రాంతం విద్య వైద్య రంగాలలో వెనుకబడి ఉండడంతో విద్యా వైద్య రంగాల అభివృద్ధి ద్వారా నిరుపేద ప్రజల జీవితాలలో మార్పు కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇక్కడి విద్యార్థులు ఇక్కడే ఉన్నత విద్యాభ్యాసం పొందేలా అవసరమైన అన్ని రకాల కళాశాలలు, పాఠశాలలు నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పుల్కల్ మండలం బస్వాపూర్ లో రూ .125 కోట్లతో నిర్మించనున్న సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం వల్ల ఈ ప్రాంతంలో విద్యారంగంలో ఎన్నో రకాల మార్పులు వస్తాయన్నారు. ఇక్కడి విద్యాసంస్థలలో ఇక్కడి విద్యార్థులు ప్రవేశం పొందేలా స్థానిక ప్రజలు చొరవ చూపి ప్రభుత్వం కల్పిస్తున్న విద్య వైద్య సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు విద్యతో పాటు సంస్కారం నేర్పేలా అనేక ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు అన్ని రంగాలలో రాణించడానికి అవసరమైన వివిధ రకాల నైపుణ్యాలలో శిక్షణ కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.వైద్యరంగం అభివృద్ధి కోసం వట్పల్లిలో రూ. 30 కోట్లతో 30 పడకల ఆసుపత్రి, జోగిపేటలో 150 పడకల ఆసుపత్రి మంజూరు చేసినట్లు తెలిపారు త్వరలో నిర్మాణం పనులు ప్రారంభించినట్లు తెలిపారు. రానున్న 15 రోజుల్లో సుమారు 168 కోట్ల రూ " లతో సింగూర్ పంట కాలువలకు సిమెంట్ లైనింగ్ పనులు ప్రారంభించనున్నట్లు మంత్రి దామోదర్ తెలిపారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ మాట్లాడుతూ విద్యారంగా అభివృద్ధి కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటర్నేషనల్ స్థాయి మోడల్ పాఠశాలలను సమీకృత గురుకుల పాఠశాలలుగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.